రాజ

కళింగగంగు.

(ఆంధ్రదేశసంబంధమగు ఐదంకముల నాటకము)

ఇది

చెన్నపురిలో ఆంధ్రపరిషత్పత్రికా కార్యదర్శులగు

కొత్తపల్లి సూర్యారావుగారిచే

రచియింపఁబడినది.

మొదటికూర్పు ౧౦౦౦ ప్రతులు

ప్రకాశకులు:

వేంకటపార్వతీశ్వరకవులు,

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము,

కాకినాడ.

1924

[కాపీరైటు]

[వెల 0—10—0

PRINTED AT
SCAPE & Co., PRINTERS,
COCANADA.
1924.

విజ్ఞప్తి.

నేనీపుస్తకమును 1912 సంవత్సరములో నాటకమని చెప్పఁదగనిపేరువెట్టి నలువురు నాచిన్నిసోదరులవలెనె రచియించితిని. అందఱకంటె నేనిందేమియు లోపముచేయలేదు. నాముద్దుసోదరుల గ్రంథములలో నెన్నివెల్తులున్నవో యన్నియు నిందు నేను జూపఁగలను. పరిశీలించువారి కెక్కుడుగానే తోఁపవచ్చును. ఇదియేమని యెవ్వరైన నడిగిన నదియేమని నాసోదరుల పుస్తకములలోనుండి చూపఁగలనను ధైర్యముగలుగుటచేతనే యీగ్రంథమును ప్రకటనముచేయ యత్నించుట—నలువురతో నే పనిచేసినను గ్రుమ్మకొనిపోవును. వీరబలుఁడు నామద్దెల యొంటిగా మ్రోఁగదని చెప్పినది జగద్విదితము—ఈదినములలో నాటకమని తెరమఱుఁగున నాడినఁ జాలును. నవ్వరావలయును, పాటలుపాడవలయును. ఇంతియకాని గుణమక్కఱలేదని నేననుట సాహసముకాఁగూడదు. నవ్వుట, తెరలలో నిలుచుట, కవిపనికాదు. నాటకుల పని. వారునవ్వించిన నవ్వవలయును గాని కవినవ్వింపలేఁడు. ప్రేక్షకులు నవ్వుట కనేకమార్గములు నాపుస్తకమున, సోదరుల పుస్తకములఁగూడ నుండును. రసికులు పరీక్షింతురు.

ఇందలిదోషములు నావికాని మఱియెవ్వరివినిగావు. ప్రూపులు నేను జూడలేను. దూరదేశమున నుండుటచేఁ దప్పులుపడినవని నాతప్పుల నితరులపైమోపను నాతప్పులు నితరులతప్పులు నార్యులెఱుఁగుదురు. నేను జక్కఁగ వ్రాసిన వారును జక్కఁగానే ముద్రింతురు—శుద్ధపత్రిక యెన్నఁడు నాబోటివారు తమంతఁదాము వేయలేరు. ఎవ్వరో చూపినఁగాని—ఇవియన్నియు నాకనుభవములో నున్నవి. నాశక్తి యింతేకాని స్వతంత్రించి యింతకంటె మేలుగాఁ జేయలేను. వట్టికుండలోఁ బాలెన్నఁటికిని బొంగనేరవు. పండితులు క్షమింపవలయును.

నన్ను నాసామర్థ్యమును దెలిసికొనఁగోరిరో నేననినమాటల నాచిన్ని సోదరుల గ్రంథములలోకంటెఁ దక్కువున్నవేమోయని చూచుటకో యీగ్రంథము నాదరించెదరు గాక యని లోకమును గోని యాడుచున్నాఁడను.

చిత్తగింపవలయును.

విధేయుఁడు,

కొత్తపల్లి సూర్యారావు.

శ్రీమదుమారమణాయనమః

కళింగగంగు.

ప్రథమాంకము.

శా. ఏపూర్ణాత్ముఁడు సర్వశక్తియుతుఁడై బృందారకారాధ్యుఁడై
దీపించున్ బుధశాపమొందుఁ గొనునిస్తేజత్వమున్ భైక్షముం
బాపంబుల్దొలఁగింపఁదాల్చు బహురూపంబుల్ క్రియాశూన్యుఁడౌ
నాపంచాస్యుని లీల లేలు మిము నిత్యానందసంధాత్రులై.

(నాంద్యంతమున సూత్రధారుఁడు)

ఉ. భార్యకుభర్తకుం గలుగు బాంధవమేహరునందుభక్తునం
దార్యులుసెప్పఁగా నది యథార్థము సేయఁగ దక్షనాటికా
హార్యటనావిలాసుఁడగు నంగజవైరియుమాధినాథుఁ డా
చార్యుఁడునైన లోకపిత సర్వసుఖంబులు మీకొసంగుతన్

(తనలో) కాలానుగుణంబుగఁ గ్రొత్తనాటకముం బ్రదర్శింపఁబోవు నేను బూర్వసాంప్రదాయానుసారము నటిం బిలుచుచున్నాఁడను. (ప్రకాశ) ప్రియురాల! ఇటురమ్ము. (తనలో) "అలంకరించుకొనుట యైనచో నిటురమ్ము" అనక కొంత క్రొత్తమార్గమునే త్రొక్కితిని.

నటి—(తనలో) స్త్రీస్వాతంత్ర్యమునకై పాటుపడు నేను మగఁడు పిలిచినంతనే పూర్వకాలాంగనలవలెఁ బిల్లిరీతిగ నెదురువెళ్ళుచున్న దానను. నేనీయనకు నమస్కరింపక స్వాతంత్ర్యముగా నిలువంబడియెదను. (సమీపించును.)

సూత్ర—ప్రియురాల! వింటివిగద.

నటి—వింటిని; మీకీవెఱ్ఱియేమి?

సూత్ర—ఆవెఱ్ఱిని నీవు నాకే యారోపించుచున్నదానవా!

నటి—నాపైఁ బెట్టుకొందునా

సూత్ర—అది యేరీతియో కొంచెము వినియెదను.

నటి—వెఱ్ఱివానికి లోకమంతయు వెఱ్ఱిగానుండినట్లగపడును. ఆఁకలిగొనిన చేఁపవలె గాలమునకుఁ దగుల్కొనుట యొక్కశనైనఁ గలదా.

సూత్ర—సభవారి యాదేశమును నిరాకరింపుచుచు. చున్నదానవు.

నటి—చల్లఁగాఁ దప్పుకొనవలసినదియే.

సూత్ర—సభ్యులలోపమా, మనలోపమా?

నటి—లోపము కాలముదిగాని యితరులది కాదు.

సూత్ర—కాలమునందలి భేదములు కొన్నికినఁబడు చున్నవిలే.

మ. ధనలోభంబున విత్తవంతునికడన్ దాస్యంబొనర్పంగ స
జ్జనుకర్మంబడి యేరిలోపమనుకో సందింతయున్ లేదు వా
రని జేపట్టితిమంచు దుర్ధనులు గర్వింపన్; దురాశాహతుల్
ఘనసుజ్ఞానమువోయి సజ్జనులు మూర్ఖశ్రేణిగాన్ సిగ్గగున్.

నటి—మఱియుఁ గాలమునుబట్టి.

సీ. పూర్వనాటకమన్నఁ బోనిమ్ము పలుమఱు
విననదే విన మాకు విసుఁగఁటండ్రు
క్రొత్తనాటకమన్నఁ గ్రొత్తక్రొత్తయె కథా
సందర్భములఁజూడఁ జాలమందు
రిది విదేశపుఁగథ హృద్యమ్మటన్నచో
నేక కాథభాష యింపఁటండ్రు
భాషాంతరమునందె పచరింతుమన్నచో
జాతీయములు మీకు సాగవండ్రు
మీరుపాడినదానికి మేమువినిన

దాసికిని జెల్లు పెట్టుడీ తంబుకాల
నిచటఁ దలయూఁపితిమిగాన నీరలనెడు
దారిలోనికి వచ్చి రిత్తఁజని బ్రిజలు.

సూత్రి—ఏమి నీప్రిపంచానుభవము? ప్రిజయంతయు నట్లుండునా? నీవు బ్రిమయుటకుఁ గారణము లేకపోలేదు.

సీ. వర్ణసమామ్నాయ ఫణితిగుర్తెఱుఁగక
తురతత్త్వమును జెప్పసాహసించు
శబ్దార్థరీతుల సందర్భమెఱుఁగఁ డ
పరపాణినిఖ్యాతి వడయఁజూచు
నుచ్చరించినమాట లోఁగి వ్రాయనేరఁ డ
ఖిలశాస్త్రగతులు లిఖింపఁదొడఁగు
పదవాక్యవృత్తి విభాగం బెఱుంగఁ డ
త్యుత్తమకవి యశం బొందఁగోరు
నన్నిటందనపేరుపై యూడఁ జూచు
నన్నిటను జ్ఞానమా నిండుసున్న యట్టి
వారు వెలసిరి వారిదర్పములు గాంచి
బ్రిమసితివి నీవు ప్రిజనెల్ల సమముగాఁగ.

నటి—ఏమో యిక్కాలమున మెఱమెచ్చుల వారే యెక్కుడుగానుండవచ్చును. చూచితివిగదా మొన్న.

సూత్రి—అది దోషపుమాట; నిప్పుడు పాతబుద్ధులు భగవద్భక్తులు పెక్కురుగలరు.

నటి—సరి, యట్లయినఁడు—మన కేనాటకమున కాజ్ఞాపించిరి?

సూత్రి—వేములవాడ భీమకవి ప్రిభావమును దిగంతవ్యాప్తము గావించిన రాజకళింగగంగు చరిత్రిమునను.

నటి—భీమకవి రండాపుత్త్రుఁడని—అక్కాలమునఁ గళింగగం

గను రాజే లేఁడని—సజ్జనగరమునకల్పితపట్టణమని—ఏమేమో యిది వఱకే నిర్ధారణచేసిరే! ఈకథ నెట్లునమ్ముదురు.

సూత్రి—కథయందు విశ్వాసములేనివారు భీమకవి రండాపుత్రుఁడని యెట్లువిశ్వసించిరి? ప్రత్యక్షప్రమాణ మెక్కడ?

నటి—వారికి నచ్చినదానికి బ్రమాణమక్కఱలేదు.

సూత్రి—తమకునచ్చనిది ప్రత్యక్షమైనను నసత్యమేనా! కల్పితమెట్లో ఋజువుచేయవలదా. కల్పితమన్నంతనె సమాధానమెట్లగును?

మ. పొగబండ్లేగతిఁ బోవుఁ; దీఁగెలపయిం బోవుంగదా వార్త లె
ట్టుగనో! యంచనిప్రశ్న పుట్టఁగనెయుండున్ యంత్రముల్ మేల్మరల్
పొగయు నీరును సాధనంబులని చెప్పన్ లోక; మానా నరున్
జగ; మామాటకె సందియంబుడిగెనే. జంత్రంబు సామాన్యమే.

నటి—మీరు విమర్శకులుగారు—కాలక్రమమున నే శాసనమో యేగ్రంథమో సంశయచ్ఛేదముం గావించును గాని బహుభావములు గల యీసభవారినెట్లు రంజిల్లఁజేయుదురో యాలోచింపుఁడు.

సూత్రి—నేనామార్గమును మొదటనే కనిపెట్టితిని.

నటి—ఆమార్గ మే మార్గము.

సూత్రి—ఏమార్గము కల్పితమనువారి కిష్టమో, యేదిజరగినదనువారికి సమ్మతమో యది.

నటి—అట్లయిన నన్నేమిచేయుమందురు?

సూత్రి—వెనుదీయక నేను దాల్పుమనిన వేషములన్నియుఁ దాల్పవలయునని కోరుదును.

నటి—వెనుదీయరాదుగాని—

సూత్రి—కాని యేమిటి; భీమకవి తల్లివేషముఁగా సందేహము! నీమతంబునసందేహముండరాదే! మగలులేనివారింగాంచిన వారు మరలఁ బతుల నంగీకరించునట్లు చేయవచ్చునని నంతసింతువే—యిపుడేమైనది. మఱియు నే నెదుటనుందును.

నటి—(తలవాంచి) ఈమెపునర్వివాహము చేసికొనినచో నీనింద లేకుండి యుండునుగదా.

సూత్ర—బలె. మంచియూహ! నీవంటిలోకోపకారిణులవలన మేలునకుఁ బ్రతిగాఁ గీడు కలుగును.

నటి—అది యెట్లు.

సూత్ర—మామతానుసారముగ మగువకు వైధవ్యము సంభవింపనే సంభవింపదు. దైవవశమున సంభవించెనా యొక్కమాటే. మీమతానుసారముగనైన నొక్కమాఱు, ఇనుమాఱు, ముమ్మాఱు, ఎక్కడికి వారియోపిక.

నటి—(సిగ్గుతో) నామనస్సు కలఁతపడినది. నాకీపూఁట—పని చెప్పవలదు.

సూత్ర—స్వభావాభినయము చేయలేనంటివా? అట్లయిన మనోవికలతఁ జెందియున్న కళింగగంగుభార్యవేషమును దాల్పుము.

నటి—పుట్టెఁడు దుఃఖములో నున్న నాకీనాఁటికి సెలవిండు.

సూత్ర—పుట్టెఁడు "నీ వీశబ్దము నే యర్థముగఁ బ్రయోగించితివి? ఈమాటకే దుఃఖము వచ్చిన—వారివారి గుణములు తెలిసికొనకుండఁ గనఁబడిన మగువలకెల్ల నీసంస్కారము బోధింతువేని వారికెంత దుఃఖము పుట్టునో.

నటి—నాథా! మీరనినమాటకుఁ గోపము వచ్చుచున్నది.

సూత్ర—"శేషం కోపేన పూరయే" త్తని యుక్తినిలువనినాఁడు చేయునది యింతయే—నీవధికారివైనచో నేనుద్యోగినైనచో నాయుద్యోగ మూడఁదీసియుందువు—

నటి—(ఆలోచించి) నాయుక్తి నిలుచునో నిలువదో, తేపు చెప్పెదను; గాని, యిపుడు నేనేమి చేయవలయును.

సూత్ర—గానమారంభింపుము.

నటి—మంచిది. బ్రాహ్మణునకు సదస్యముపళ్లెమువలె నాకిది ప్రతిప్రదర్శనమునకుఁ జిక్కుగానేయున్నది. కానిండు—

మ. విశదాకాశమునన్, జనౌఘములు పృథ్వీజాని హాయింపఁగా
సశరీరంబుగ దర్శనంబొసఁగు నాస్వర్గంగనా; సత్కవీం
ద్రశతార్ఘ్యార్పిత గంగదానజలధారాబింబముంబోలి; యూ
ర ! శరద్వేళలఁదోఁచెఁ గృష్ణపశుమార్గం బాత్తగోలోకమై.

సూత్ర—బళిరబళిర ! మనస్సు కలతవడియున్నను గానమునందుఁ గ్రొత్తకల్పనమే కావించితివి.

(తెరలో)

ఉ. ఎవ్వతెవే పిశాచినిరో ! యెల్లరుఁ బ్రాణము పోవుచుండఁగాఁ
గ్రొవ్వినపిల్లి గంతిడుటకు న్సరివచ్చెను నీప్రలాపముల్
మవ్వపుఁగీర్తికై బ్రదుకుమాట దలంపనివాని బోరనన్
గెవ్వనఁగేరి మెచ్చెద వక్రమమార్గమొ హాస్యరీతియో.

నటి—(బెదరుచు) నాథా నేనేమంటిని? యెవ్వరో నిందించుచున్నారు.

సూత్ర—ఆమె కళింగగంగునృపాలుని భార్య. తన పెనిమిటి చేత నెడలెఱుంగని దానమునకై పొగడుచున్నదాన వనుకొన్నది. సరి! యేమైననేమి! రమ్ము—మన మనంతరకార్యమునకై గడంగవలయును— (నిష్క్రమింతురు.)

(ప్రవేశము—రాణి—సేవకురాలు)

రాణి—కమలా ! రాజులకు దానగుణము మదగజములకువలె స్వాభావికము. మీప్రభువుగారు చేయునది యకార్యము కాకున్నను బూర్వాపరములాలోచించుచున్నారా లేదాయని మనస్సు నొగులుచున్నదిసుమీ.

కమ—అమ్మా! నిజమే. "పిల్లుగట్టు నలకు చేరుండు తానయ్యు నాయమునకు వెచ్చమధికమైన" ననికలదు (విసనకఱ్ఱతో విసరుచున్నది.)

రాణి—ఓసి! మనలో మనమాట—

కమ—అల్లే—ఇందెవ్వరును బయలు లేరు.

రాణి—(చెక్కునఁ జేయిచేర్చి యాలోచించును.)

రాజు—(ప్రవేశించి—తనలో) ఈముగుదయెంతయచు(?)యించినను దేఱకున్నది. (చాటుననిలిచి)

క. అడిగినవారలకిచ్చుట
యుడుగుదునో యడుగకున్న నొసఁగుదునో నా
యొడమికి ఫలమెది యెన్నఁడు
నుడుగనియీవంత దేవినుడుగుం బెట్టుక

రాణి—ఆయముకంటె వ్యయమధికము చేయుచున్నారా

కమ—జ్ఞానధనుఁడగు ప్రభువు, ఏమిచెప్పఁగలము అనవరత వితరణముచే మనకు స్థూలదృష్టినట్లు కనఁబడుచుండవచ్చును. (విసరుచున్నది.)

రాజు—మనస్తాపమునకుఁ గమల చెప్పుఁవాక్యములు గొంత యుపశాంతింగలిగింపవచ్చును.

రాణి—అల్లేని నాకసూయ యేమిటికి ?

కమ—(ముంగురులు చక్కనొత్తుచు) ప్రభువుత్తేమము గోరుటయ కాని యిది యసూయకాదు.

రాజు—బలే! బలే! కమలా!

గీ. పతిహిత ప్రార్థనులు ప్రాణసతులగుటయు
సతులమతినొప్పి వాపెడు మతి మదగ్ర
ణులు పరిజనంబులగుటయు బహుయుగములఁ
బతిరొనర్చిన సుకృతంపు ఫలముగాదె.

రాణి—అపాత్రత్యాగము జరుగుచున్నదా?

రాజు—ఇన్నివిధముల నీవు పరీక్షించుచుండ నే నపాత్రత్యాగ మెట్లుచేయఁగలను.

కమ—విద్వత్ప్రభువు—పండితులకొసఁగును —

రాణి— నిరుపేదలకిచ్చినదియుఁ బాత్రమే.

కమ—ప్రభు వీయిరుదెగలవారికే యిచ్చును. ఇది నే నెఱుఁగుదు.

రాజు—నీవెకాదు సమస్త జనులెఱుఁగుదురు.

రాణి—నిరుపేదలు దుఃఖింతురా? మనకు దుఃఖము—పండితులు కోపింతురా మనకుఁ గష్టము.

కమ—మా యేలిక సమయజ్ఞుఁడు.

రాణి—సమయజ్ఞనకేని కష్టకాలము ప్రాప్తించెనా సర్వము మఱపువచ్చును.

రాజు—ఏమిటి కీమె యింతవిచారమునకుఁ దొడఁగినది ? దుస్స్వప్నఫలమా ? ఆగతజ్ఞానమా—

ఉ. ఒక్కపుడేదియో మదికి నొప్పమివాటిలునట్లు తోఁచు; నా
ప్రక్కనె కాచియున్నటులు గ్రక్కున వచ్చిపడు న్విచారముల్
దిక్కఁగనీయరాదెపుడుఁ జింతల కింతయుఁ దావులోనఁ జే
రెక్కినవారె లోఁగుదురు నింతులు దానికి నొక్కలెక్కయే!

రాణి—నాకీయసమయవిచార మేల కలుగవలయును.

కమ—అసమయమా—ముందుజాగ్రత్త. వచ్చిన పిమ్మట తొట్రుపడుట యజ్ఞానము.

రాజు—నీకీయసమయవిచారము నేను దలఁచినట్లేదో యొక యలజడివలనఁ గలిగినది.

కమ—అమ్మా—మనసు చిక్కఁబట్టుము—విచారములన్నియుఁ దొలఁగును.

రాణి—నామనస్సు నాకుఁ జిక్కకయేకదా నీతో నాలోచనము—

రాజు—ఈమె కలఁతవాపుటకు నాకిదియే సమయము—(సకిలించును)

కమ—(ఉలికిపడి) ప్రభువుగారువలెఁ దోఁచుచున్నది.

రాణి—(అచ్చెరువుతో) మన మాటలు వినియుండునా—

కమ—ఏమితప్పుమాటలాడితిమి. నీవుధైర్యము వహింపుము.

రాజు—(ప్రవేశించును)

రాణి—(లేచి నమస్కరించును.)

కమ—(పీఠము పెట్టుచున్నది.)

రాజు—(కూర్చుండి) ఆనందమేకద !

రాణి—(కూర్చుండి) మీరాకవలన.

రాజు—మీసల్లాపమున కడ్డుకలిగినదా ?

రాణి—సల్లాపములకేమి లెండు.

రాజు—అట్లనెదవేమి ?

మ. పరమప్రీతము లోకమెల్లను బరప్రాబల్యమా లేదు; బం
ధురసస్యాఢ్యము భూమి; పాలనము నిర్దుష్టంబుగా లోకమె
ల్లరు శ్లాఘింతురనామయంబు లొడళుల్సల్లాపముల్గాక మీ
కరయన్ వేఱొకరీతికేమి కతమో యబ్జాక్షి యోజింపుమా.

(నిరీక్షించి) నీవాకింత ముఖవికాసము తగ్గియున్నదానవు.

గీ. చింతకేడ మేది యెవ్వారిచేతనైన
నప్రియము వింటివో హృదయంబు కలఁగఁ
గల గనన్నేదుగద యడుగంగఁ దగదె
కోపకారణమైతినొకో యిదేల !

రాణి—శ్రీహరీ! ఈయుపచారముకూడనా! ఇదియేచాలును.

రాజు—కూడదనిన? ఏది నీకుంజాలును?

రాణి—ఏమియును లేదు.

రాజు—లేకయేమి! నీమాట సందిగ్ధముగానున్నది.

రాణి—మాటలాడుట చేతఁ గాక; సందిగ్ధముగాఁ బలుకుట

రాజు—వింతలుపుట్టుచున్నవిగదా.

గీ. బాల్యమున మందమతులున్నఁ బ్రౌఢులగుదు
రెదిగినకొలంది; బాల్యముమొదలుఁ బ్రౌఢు
లెదిగి మందులుగామాఱు టెఱుఁగ నింత
దనుక; మాటాడఁజేతగా దనిన నగరె.

రాణి—నవ్వుటాలకే యట్లంటిని.

రాజు—ఇట్టి చమత్కారవాక్యములు మాటలాడఁ జేతగాని నోట వెడలిన వేగదా?

రాణి—ఘుణాక్షరన్యాయమున వెడలుచుండుట కలదు.

రాజు—మాటాడఁజేతగానివారేకదా న్యాయముల నెఱుఁగుట!

రాణి—సహవాసబలమున, వినికిచేఁ గొన్ని పెద్దపెద్దమాటలు నోట వెలువడుచుండును.

రాజు—ఇట్టి చేతగానిమాటలు నేర్చుకొనుటకుఁ దగినసహవాసము వినికి యెల్లవారికి నొదవుగాక.

రాణి—ఒదవివి కావుననే లోకమునిరాలోచనముగనున్నది.

రాజు—ఆ లోకములోనిదానవు నీకేలయాలోచనము.

రాణి—నాథా! ఇట్టివియేగదా చేతఁగానిమాటలు!

రాజు—చాలుఁజాలు-ఇట్టివెఱ్ఱులు కట్టిపెట్టుము. తలఁపునకు వచ్చినవానికెల్లఁ దలగట్టి విచారింతురా ?

రాణి—వెఱ్ఱులంగడయును గట్టిపెట్టవలసినదేగదా!

రాజు—ఏమి? నాయొద్దఁగూడఁ గొంతవెఱ్ఱికనఁబడుచున్నదా?

గీ. చూడఁజూడంగ గుఱ్ఱము గాడిదయగుఁ
దినఁగదినఁగను గారెలు కనరుజెందు
నట్లుసద్గోష్ఠి నెంతయో యందియుంది
యిపుడు నే వెఱ్ఱిగొంటినే యిందువదన.

రాణి—సద్గోష్ఠివెఱ్ఱియే మీకుఁ గొంతపట్టుకొన్నది.

రాజు—క్రొత్త నీతిశాస్త్ర మెవ్వరయిన రచియించినారా?

రాణి—ఏవిషయమున?

రాజు—సద్గోష్ఠి వెఱ్ఱియనియు—దానిని డిగవిడువవలయునని యుఁ దెల్పువిషయమున.

రాణి—క్రొత్తశాస్త్రము పుట్టలేదుగాని పాతవానియందే యేదియు నతికూడదని యున్నది. "అతిసర్వత్ర—"ఆముక్కలు నాకు రావు. ఎవ్వరో చెప్పుకొనుచుండ వింటిని.

రాజు—నీశ్రుతపాండిత్యము లోకాతీతముగానున్నది. చెప్పుడుమాటలు చెడ్డవియని యెవ్వరైనఁ జెప్పుకొనుట వినలేదా.

రాణి—చెడ్డమాటకుఁ జెవియిమ్మని యింతవరకెవ్వరును జెప్పలేదు.

రాజు—హాయిగానున్నపుడు విచారింపుమని చెప్పినారా?

రాణి—లేదుగాని, యెవ్వరో-అతిమాత్రము కూడదని చెవులు చిల్లులు వోవునట్లు చెప్పుచున్నారు.

రాజు—నాలోనున్న యతిమాత్రగుణమును దెల్పితివా సామాన్యమునకు దింపయత్నించెదను.

రాణి—అది యందఱ కన్నిరీతులనుండును. మీది మీ కతిగాఁ గనఁబడక పోవచ్చును.

రాజు—నీవు చెప్పినట్లు చేసెదను నిరూపింపుము.

రాణి—నేనంతటిదానసా-వారివారికిఁ దెలియవలసినదేగాని-

రాజు—రాజన్నంతనె పండితులు వత్తురు, సామరులువత్తురు—వారి వారికిఁ దగినట్లేయనిచో—

రాణి—(కమలకు మనమాటలు వినినట్లేయున్నదని సంజ్ఞ చేయును)

కమ—(తెలిసికొనినట్లేయున్నదని బెదరుచుఁ బ్రతిసంజ్ఞ చేయును)

రాజు—ఎట్లుజరుగవలసినది యట్లుజరుగకమానదు. దైవయత్నముగాని మనస్వాతంత్ర్యమిందుఁ గొంచెమైనను లేదు-

రాణి—పురుషప్రయత్నము కొంతయున్నదిగదా! మనజాగ్రత్తలో మనముండవలయును.

రాజు—అదియే నీవెఱ్ఱి; అందు మనస్వాతంత్ర్యము కొంచెమైననున్నపుడుగదా మనజాగ్రత్త!

రాణి—ఏదియెట్లున్నను గవీశ్వరులవిషయమున జాగ్రత్తగానుండవలయునని ప్రార్థించెదను.

రాజు—తిట్టుకవులు బట్టుకవులు, నుందురని యెవ్వరో పిటికి మందు పోసియుందురు.

రాణి—బట్టుకవులకు నేను భయపడను.

రాజు—తిట్టుకవులు వేఱుగా నున్నారా ?

రాణి—లోకము చెప్పుకొనుచున్నది.

రాజు—అప్పుడైన నెట్లు జరుగవలయునో యట్లే జరుగును. మనకు భయమేల?

రాణి—జాగ్రత్తగానుండుమని ప్రార్థించెదను.

రాజు—

క. ఉందురు కొందఱు సౌమ్యులు
గొందఱు దుందుడుకువారు కుకవులు సుకవుల్

పొందుపడ మాటలాడిన
నందఱిదుండుడుకుఁ దీఱు నటుభయమేలా?

రాణి—పొందుపడ మాటలాడిన నాకుంజాలును.

రాజు—కానిమ్మిపుడా విచారమేల ?

రాణి—ఓకవీశ్వరులార; నన్నెట్లు కాపాడెదరో;

రాజు—కవీశ్వరులపైవాఁడు సర్వేశ్వరుఁడుగలఁడు.

రాణి—ఓసర్వేశ్వరా! మమ్మురక్షింపుము.

కమ—దేవీ! ఇంకదైవముపై భారమువై చియుండుము.

రాణి—ప్రాణేశ్వరా! దాతృత్వమున మీకు రాత్రిందివములు తెలియవు. ఎప్పుడెట్టివారువత్తురో, ఏసమయమెట్లుండునో!

రాజు—

మ. ధనమర్థించి కవీశ్వరుల్పలువు రాస్థానంబు సొత్తెంచి యి
చ్చినఁ గైకొందురు; లేదనన్వెడలుదుర్ చీ కొట్టుటల్ తిట్టుటల్
ఘనమంచెంచినవారిఁజూచినపుడే కానిందు మీరెప్పుడేఁ
జనుదెండన్నతలంపు బాత కొదవున్ సన్మార్గుఁ బూజించెదన్.

రాణి—తిట్టుకవులను మీరుబూజింపవలయును.

రాజు—భయపడి తిట్టువానికిఁ దిమ్మువానికిఁ నొసంగినఁ బాత్రాపాత్రవిచారమెప్పుడు.

—(తెరలో)—

మ, తనసామర్థ్యము లోకమెన్నఁగఁ గవిత్వప్రజ్ఞఁ జూపించుచున్
ధనముంగూర్చుచు సంతసింపక వృథా దర్పంబు నన్వారునా
కెనయే వీరలు సాటియేయనుచు దుర్వ్యాప్తిన్విజృంభించుద
క్షిణపుంబండితుఁడిందు వచ్చె విని నీ కీర్తిప్రభావాదులన్.

మఱియును.

మ. సకలజ్ఞుండవు నీసమక్షమునవాక్చాతుర్యవాదాదులన్
వికలప్రజ్ఞుని జేయువాఁడనని వెన్వెంటం గళింగాంధ్రుఁడా
శుకపింఛ్రాండలవానితో వెడలిప్రాచుర్యంబుగావించెఁబ
త్రికలన్ వీథులవెంట వారిసభకుం దేనాజ్ఞ వెట్టింపుమా.

రాజు—(విపిలేచి) ఇపుడు సేనావిషయమై యోజింపవలయును దేవీ! నీవు హాయిగానుండుము.

రాణి—(చేతులుజోడించి) మహారాజా! జాగ్రత్త జాగ్రత్త!

(నిష్క్రమించుచున్నారు

—ఇది ప్రథమాంకము—

కళింగగంగు.

ద్వితీయాంకము

(ముగ్వురు బాలురు గిచ్చకాయలాడుచుం బ్రవేశింతురు.)

ఒకడు—(గోవిందుఁడు) రెండొగ్గులు నావఁటరా?

రెండవవాఁడు—(భీముఁడు) రండెవ్వరు కాదనిరా (అని గుంట కడనుండి జేన గొలుచుచున్నాఁడు.

గోవిం—పిక్కిరియాట యిదేరా

భీము—చెక్కనఁబోడి చెడఁబోరా

మూఁడవవాఁడు—(సోముఁడు) నిన్నును నిట్టులె పోరా

భీము—ఎన్నఁడు నిట్టులె లేరా

గోవిం—ఆడుము చక్కఁగ లేదా

సోము—నీడుము మాజత వాఁడా

భీము—ఇద్దఱునొక్కటైనారా

గోవిం—పెద్దలనముగఁగ రారా

భీము—(జేనగొలిచి) ఒక్కాయకొక్కు;

గోవిం—రెండాయరెట్టి (జేనగొలుచును)

సోము—ఓయబ్బ; యీభీముని జేఁ మూరెఁడున్నదిరా,

భీము—లేదు చూడుము; నీగీతయొద్దనుండియే కొలిచితిని. ఇదిగో నాజేన.

సోము—ఆడెదు మోసపుటాటల్

భీము—ఓడినయపుడీమాటల్

గోవిం—(కూర్చుండిలేచి) ఏవీ యాడుము సరిగా. (అనిగుంట యొద్దఁ గాయ యొగ్గుచున్నాఁడు.)

భీము—ఏదీ యొడ్డుము బరిగా. (చేతిలోని రెండుకాయల నొక దానితో నొకటి కొట్టుచున్నాఁడు)

సోము—గోవిందా! మరలమనమే యొగ్గవలయునా? మనమాడవలదు.

భీము—ఓడినవా రొగ్గుట యెక్కడను లేదా?

సోము—మాయూరిలో లేదు

గోవిం—(గుంటయొద్దనొగ్గినకాయను దీసికొనుచున్నాఁడు)

భీము—మీయూర లేదేమో, మాయూరనున్నది.

సోము—మీదేయూరు; మాదేయూరు?

భీము—నీదియు నాదియు నీయూరే గోవిందునిదేయూరో గాని.

గోవిం—(నవ్వుచు) మాది దాతూరామము.

భీము—(కోపముతో) ఔను. నాది దాతూరామమే. తప్పా! ఆయూరిలో మనుష్యులు లేరా?

సోము—గుడిలో దేవుఁడున్నాఁడు.

భీము—దేవుని నిందించు నీనోటికి బుద్ధిచెప్పుకొనుము.

గోవిం—మమ్మమోసముచేసిన నీకెవ్వరు బుద్ధిచెప్పెదగు.

భీము—తప్పుచేసినవారిని దండించుటకు గంపెడుకన్నుపెట్టికొని చూచుచున్న భగవంతుఁడు.

(ఒక పెద్దవాఁడు ప్రవేశించును.)

పెద్ద—ఓ బాలురారా! ఈయెండయేమి, కాలు క్రిందబెట్టినఁ జుఱ్ఱున నంటుకొనుచున్న దే; చల్లగా నాడుకొనుచున్నారా? మీ కింటఁ బనులు లేవా?

భీము—ఇతఁడు దేవునిలాగున వచ్చినాఁడు

పెద్ద—మూర్ఖులార! చదువుసందెలుగుంటఁబెట్టి గంటవాయించినారా? ఓరీ, భీమా! వెధవకొడుకా! అదపుపెట్టువారు లేక పేటురేగు నీకీయాటలేమి? తల్లిదండ్రులు తెచ్చిపెట్టుచుండ మెక్కుచుక్కు బద్దులవలెఁ దిరుగు వీరితో నీకాటలేల—నీకై మీయమ్మ యెక్కడఁ దిరుగును. కానిమ్ము; సాయంకాలము మీయమ్మతోఁ జెప్పెదను.

భీము—(భయముతో) మామా! నన్నుఁబురికొల్పి చదువుకొనుచున్న పుస్తకము లాగికొని యీసోముఁ డింటఁబడవైచి యిక్కడికిఁ దీసికొనివచ్చినాఁడు.

సోము—మాటలు నేర్చినవాఁడు గనుక మామీఁదఁ బులిమిపుచ్చుచున్నాఁడు. మా కాయలన్నియుఁ బిక్కిరిచేసి గెల్చుకొన్నాఁడు.

పెద్ద—చీ! ఎవరికాయలు వారు పుచ్చుకొని పొండు.

(అని సమాధానపఱచి పోవును)

గోవిం—(నవ్వుచు)

కం. ఒకతొయిల్లము వారిని
సకలజనులుఁగాంచి చదువుసందెలు లేవా
యకట! యోవిధవముండకొ
డుక! యని తిట్టెదరఁ జెప్పుడుం గనుఁగొన్నన్!

సోము—ఒకనాఁడు మానాయన—

భీము—(కోపముతో) మీరు బుద్ధిహీనులు. మీజట్టుండను. ఇంక నెన్నఁడు మీతో మాటలాడను.

గోం.—ఆడలేక యోడిపోయినాఁడు-దుష్టుచ్చి-

సోము—కాలిక్రింద మాఁటిపోయినాఁడోయి;

భీమ—అగును; ఓడిపోయినాఁడను. చెప్పుకొమ్ము. చెప్పి చెప్పి నా కాలికి బంగారుచెప్పులు చేయింపుము.

గోవిం—సోమూ! ఒకవేళనీపెద్దవాఁడు మనవాండ్రతోఁ జెప్పునేమో కాఁబట్టి రమ్ము; రెండవసందులోనికిఁ బోయి యాడుకొందము

(అనిపోవుచున్నారు.)

భీమ—వాస్తవముగాఁ జదువులేక చెడిపోదురుగాని తిండిలేక చెడరు. ఈదిక్కుమాలిన వేములవాఁడలోఁ జదువుకొందమన్నను జెప్పువారులేరు. ఇందుకనియే కాఁబోలును దీనికి వేములవాఁడయనిపేరు కూడఁ గొందఱుచెప్పెదరు. నేను జదువుకొనినపిదపఁగాని యీగ్రామమునకు రాను. అప్పుడువచ్చి యీమూర్ఖులకిద్దఱకు బుద్ధిచెప్పెదను. కాలక్రమముచేత నాతల్లికంతయుఁ దెలియఁగలను. (అని యూరువిడిచి పోవుచున్నాఁడు.)

(ఒక బ్రాహ్మణవిధవ ప్రవేశించుచున్నది.)

విధివశము. అత్తవారింటనడుగువెట్టి పట్టుమని పదికాలములపాటుగాకుండఁ గాఁపురముకూలినది. ఎవ్వరినేమందును. పుచ్చినవక్కవచ్చుసాధనములేదు. మామగారుమామఁగారే! పుట్టినిల్లే గతియైనది. ఎట్టులో దినములు నెట్టుచు మూలఁబడియుండనీక దుస్సహవాసముల మరగిన పుత్త్రుఁడు నాకొకఁడు దాఁపరించినాఁడు ఎందోపోయినాఁడు. మృతినొందిన పెనిమిటికై యేడ్తునా, కనఁబడనితనయునికై యేడ్తునా? ఓకొంటెబాలురారా! మాకుఱ్ఱవానిని మీపొట్టబెట్టుకొన్నారా! ఎందుఁబోయినాఁడో తెల్పఁగలరా! మిమ్ముదూషించినలాభమేమి! మా

బిడ్డ దుడుకువాఁడు_మీబిడ్డలనెత్తిపైఁ గంపలు కొట్టుకొనుండని_మన బంగారుమంచిది కానపుడు—(చెవియొగ్గివిని) ఎవ్వరునాయనా! పిల్లవాని నక్షత్రమా! అయ్యో! అప్పుడు నాకంత తెలివియెక్కడిది! అప్పటికి నిప్పటికి నొక్కమచ్చున నేయున్నది. శివరాత్రికి మూఁడు నెలలకుఱ్ఱవాఁడు_(విని) పేరా? భీమేశ్వరుఁడు; మీకడుపుచల్లగ-నేనంతటిదాననగుదునా పండితుఁడైనను గాకపోయినను నాకంటెఁ బడినఁ జాలును_జీవించి యున్నాఁడుగదా!

ఒకఁడు—(ప్రవేశించి) తల్లీ! నీమొగముచూచిన నపుత్రికురాలివలెఁ గనఁబడవు. నీబిడ్డనికి భయము లేదు-నక్షత్రము తెలిసినట్టయిన లగ్నముకట్టి-ప్రక్కడనున్నాఁడో వలవేసిలాగినట్లింతలో నీయెదుటఁబెట్టుదును- నీకుఁ జదువురాదా? తండ్రిలేనిబిడ్డఁడని యపుడు జాతకము వ్రాయించియుండవు. తిథివారనక్షత్రములు వ్రాసి యేచూరులోఁ బెట్టిన నుండునుగదమ్మా!

విధవ—నలువురివలెఁ జదువువచ్చిన నాకీబాధ యేల-

ఒకఁడు—ఓయమ్మా! చదువురాదో బ్రతికినావో; చదువువలదు; చట్టుబండలువలదు. నీయీశ్వరభక్తియే నీకుఁజాలును- విద్యావతుల మనుగర్వముగల మదవతులను జూచుచున్నాముగదా!

ఉ. జనకుండాడటఁ గూతు శాస్త్రికడనిచ్చెల్ సంస్కృతాంధ్రంబులున్
ఘనకావ్యంబులునుం బురాణములు నుద్గ్రంథంబు లెల్లన్ సనా
తనధర్మంబులు నేర్వఁజేసెఁ దుదకాతన్వంగి యత్తింటనుం
డిన నేనన్నముముట్టఁ బుట్టినిలు నేఁడే చేరుదం చేడ్చెడున్.

విధవ—అత్తకోడరికము కత్తిమీఁదసాము; పుత్రునిపైఁగలప్రేమ యత్తకుఁ గోడలిపైయుండదు.

ఒకఁడు—చదువురాని నీవట్లుతలంపనగును. చదువుకొన్నవారి గతియేమి, ఆఁడువారికేమి, మగవారికేమి? చదువుదారిచదువుదే; జ్ఞానముదారిజ్ఞానముదే. వారియదృష్టము.

విధవ—ఎవరబ్బా! అత్తయింటనున్న నన్నుముత్తినను; పుట్టినింటికి నేఁడేపోనుననిపట్టుపట్టినవిద్యావతి-

ఒకఁడు—పేగుతోఁబని యేమి? ఇంకొకచోట-

గీ. పెండ్లిగానిమఱఁది వెడలించె నిలు పూట
కూళ్ళయింటనన్న కుడువఁ బెట్టి
రొక్క.మీయఁదిట్టు లెక్కలుగసి పతిఁ
జదువుకొన్నయొక్క జలజగంధి.

విధవ—లోక మనేకవిధములు- మీరుసెలవిచ్చినట్లు దేనిదారి దానిదే.

ఒకఁడు—ముందుముందు మఱియు నన్యాయమని పెద్దలుచెప్పుదురు.

విధవ—మన కేలగాని, ఓపుణ్యాత్మా! నాబిడ్డఁడు నాకుఁ గనఁబడునా? ఏదిక్కుననున్నాఁడు?

ఒకఁడు—దూరముగ దక్షిణముగనున్నాఁడు.

విధవ—దక్షిణదిశను నాకెవ్వరును బంధువులులేరు. నాప్రభువైన భీమేశ్వరుఁ డొక్కఁడుదక్క.

ఒకఁడు—ఏయూరమ్మామీది?

విధవ—నాయూరు గంగలోఁ గలసినది- మాపుట్టినిల్లుగూడ వేములవాడయే.

ఒకఁడు—సుబ్రహ్మణ్యముగారి పుత్రికవా?

విధవ—నాతండ్రి చల్లనివేళ జ్ఞప్తికివచ్చినాఁడు.

ఒకఁడు—పొద్దువాలినది-నడచినడచి యున్నదానవు మాయింటికిరమ్ము. మీనాయన నాకుఁ బ్రాణస్నేహితుఁడు.

విధవ—(మొగముచూచి) సిద్ధాంతిబాబుగారా! అయ్యో! నేను బ్రదికియున్నపుడు చిన్నతనములోఁ జూచితిని. ఇద్దఱును-అన్నా అన్నాయని-(మొగముత్రిప్పుకొనును.)

ఒకఁడు——పాపబిడ్డవంటిదానవు; ఈయవస్థయెవ్వరికో గాని తప్పదు; విచారింపకుము.

విధవ——(కన్నులు తుడిచికొనును.)

వేఱొకపురుషుఁడు——(ప్రవేశించి) సిద్ధాంతిగారా! ఈచిన్నది యెవరు?

సిద్ధాం——ఈపిల్లదానితండ్రికి నాకు బాల్యస్నేహము. నియోగమని వైదికమని మేమిరువురము గూడినపుడు భేదములేనివారము. నేను వారియింటనెప్పుడును నత్తెసరుపెట్టు నాచారము లేదు-వేములవాడలో నాకుఁ బరాన్ననియమము లేదు.

వేఱొ——ఈనడుమ నెక్కడనో చదివితిని-వర్ణభేదము పాటింపనివారు బైలుదేరుదురని. దానికిదృష్టాంతము-వైదికులలో మీరు, నియోగులలో

సిద్ధాం—అదియా! భారతఖిలములలో సింధుముని చెప్పినాఁడు.

గీ. ఋగ్యజుస్సామశాఖలరీతి మఱచి
ములికినాడును వెలనాడు మున్నుగాఁగ
నాడులను బెట్టుకొనుచు బాంధవ్యమెల్ల
రగ్రజాతికి నభిమాన మావహించు.

ఉ. ఉందురు రెండురీతులనియోగులు వైదికులంచు వారిలోఁ
గొందఱు మేము మేలనుచు గొప్పలుచెప్పుచు నన్యశాఖకుల్
నిందఘటింతురందు బహునీతులుచెప్పెడు పెద్దపెద్దలే
యెందుల కిట్టిభేదమని యేకముగండని బోధసేయుచున్

క. చందాయను నొకపద్ధతి
హిందూస్థానమ్మునుండి యేతెంచును దా
నిం దాము తామగైకొని
యుందురు తమశాఖవృద్ధినొనరుపలోలోన్

అని యుల్లేఖమేమో చెప్పఁబడినది.

వేఙ్కో—పోనిండది మనము చూడము. ఈయమ్మాయిమన-సుబ్రహ్మణ్యముగారి అనగా భీమేశ్వరము-పాపను.

సిద్ధాం—ఆఁ! అద్దిగో-ఆలాగురమ్మా ఇఁకేమి సిగ్గును నెఱుఁగు దుప్పు

విధవ—(సిగ్గునఁదలవంచి కన్నులుదుడిచికొనును)

వేఙ్కో—ఇక్కడికేమిపనికై వచ్చినది.

సిద్ధాం—"సుపుత్త్రః కొంపపీకరః" అని కొడుకు దుస్సహావాసములంబడి యేకాశియో రామేశ్వరమో లేచిపోయినాఁడఁట

వేఙ్కో—దుస్సహావాసము గలవారు కాశికిఁ బోవుదురా?

సిద్ధాం—అన్నదమ్ములలోఁ జేవతక్కువయైనది. తానే వెదకుటకు బయలుదేఱినది.

వేఙ్కో—ఎన్నియేండ్లవాఁడు? ఎట్లుండును?

విధవ—తండ్రివలెనే గనికుఱుచగా నుండును.

వేఙ్కో—ఎన్నియేండ్లవాఁడమ్మా?

విధ—కార్త్తికపౌర్ణమి గాలివానకుఁ గడుపులోనున్నాఁడు. మఱినెలకుఁ గాఁబోలును పురుడువచ్చినది.

వేఙ్కో—ఆహా! కార్త్తికము, మార్గశిరము, పుష్యము, మాఘము, ఫాల్గునము (అని వ్రేళ్ళులెక్కపెట్టును)

సిద్ధాం—అది యేమి లెక్క? ఏసంవత్సరము? ఇక్కడ నేను సిద్ధాంతినున్నాను.

వేఙ్కో—(తెల్లపోయి) అన్నట్టు! కార్త్తికము సంవత్సరములలోనిదని లెక్కపెట్టుచున్నాఁడను.

విధవ—నా తెలివియుఁ దెల్లవాఱినది. నేనేమని చెప్పితిని;

వేఙ్కో—ఎంతయీడుండునమ్మా!

విధవ—కూరపాటివారి రెండవకుఱ్ఱవాఁడు, వీఁడు నెక్కఁడియా
డువారు. అంతపొడవరి కాఁడు.

వేఙో—అబ్బ! పదియేండ్లా, పండ్రెండేండ్లా వయసు?

విధవ—రెండునుగావు; పదునాలుగేండ్లుండును.

వేఙో—అప్పటికా యిప్పటికా పదునాలుగు?

విధవ—మీకెప్పటికిఁ గావలయును?

సిద్ధాం—నాతల్లి యిప్పటి కెంతయీడో చెప్పఁ జాలును.

వేఙో—నాప్రశ్నకుఁ దగినట్లేయున్నది.

విధవ—అన్నగారూ; ఆఁడు లెక్కలిట్లేయుండును. ఇప్పటికిరువ
దిసంవత్సరములు-

సిద్ధాం—ఆ పదునాల్గు లేచిపోయిననాఁటివయస్సు.

వేఙో—ఆయేండ్లకిందట లేచిపోయినాఁడా? మఱివర్ణము?

విధవ—బ్రాహ్మణవర్ణము; నియోగులము.

వేఙో—రంగమ్మా! నేనొకటియడిగిన నీవొకటి చెప్పెదవు

విధవ—నాపేరు రంగమ్మకాదు.

సిద్ధాంతి—నాప్రశ్నకు "అర్థాధికారుణాంగశ్చ" అని వచ్చిన
దయ్యా!

వేఙో—ఎఱుపులోనే లెక్క; నల్లనివాఁడు కాఁడు.

విధవ—అయ్యో! యెఱ్ఱగానుండునా నల్లగానుండునా యని
యడుగుచున్నారా?

సిద్ధాం—ప్రశ్నలో దక్షిణదిశనున్నట్లున్నది. దుస్సహానాస
ములు కనఁబడలేదు.

విధ—బాబుగారు! జతగాండ్రెవ్వరు నూరు కదలలేదు! ఎ
క్కఁడనైనఁ జనువుకొనుచున్నాఁడేమో!

సిద్ధాం.—ఆఁ! విద్యాయోగమున్నది. పోనీగాని—ఈప్రశ్న పిల్ల వానికిఁ దలవెండ్రుకలు పొడుగుగానుండునా.

విధవ—చిక్కుదీయకుండ నువ్వేదవు; నేనే దువ్వుకొందునని చేతిలోని దువ్వెన లాగికొనువాఁడు. శాత్రెఁడు-తలనొప్పి, చెఱువులో నీఁదవలదన్న మాటనిచ్చినారా తోడివాండ్రు

వేఱో—నేను శివరాత్రికి దాక్షారామ సప్తగోదావరములో స్నానము చేయుచున్నాఁడను.

సిద్ధాం—అమ్మా! దక్షవాటి మీయూరికి దక్షిణమేనా!

వేఱో—అంతనుండిలోనుండి కుడిచేతఁ బుస్తకము, నెడమచేతఁ బొడిబట్ట పట్టుకొని యేనుఁగీఁత సప్తగోదావరములో నిలువీఁతను దానినడుమనున్న మండపములోనికింతలోఁ జేరినాఁడు-ఎవ్వరోవిద్యార్థి.

విధవ— నాతండ్రికాఁడుగద! నిజమేనా? నేనేడ్చిపోదుననియా?

వేఱో—అయ్యో! బ్రాహ్మణుఁడు సంధ్యాసమయములో నబద్ధమాడునటమ్మా?

సిద్ధాం—కావచ్చును. అక్కడ విద్వాంసులున్నారు.

వేఱో—గురువుగారి యొద్దఁ బాఠము చెప్పుకొని వారియింటనే భుజియించి యల్లే వైదాతేండ్లనుండి మండపములోఁ గూర్చుండి చదువుకొనుచున్నాఁడఁట.

సిద్ధాం—అక్కడికెవ్వరునువచ్చిచదువున కాటంకము చేయరని—

విధవ—ఇదిగో! పోయి నాపుత్రుని దీసికొనివచ్చెదను.

వేఱో—ఇపుడెక్కడికి వెళ్లెదవు? దగ్గఱా, దాపా! పురమునకు వర మైదామడ; వరమున కూరైదామడ? తెలిసిన లెక్కయే.

సిద్ధాం—ఆయవడారము నిక్కడికి బ్రాత్తాగామము, అయిదామడకుఁ దక్కువయుండదు - భీకరముగానుండును.

గీ. కొడుకుమీఁది ప్రేమ నడిచితివే కాని
నీదు గోము నీదు నిదువంశ
మింతదవ్వు దెచ్చునే కాలవైపరీ
త్యంబు; దస్సియుంటి వమ్మ నీవు.

విధవ — నిద్రాహారములు లేవు. నాకాళ్ళలో శని — పక్కయూరనున్న నాబిడ్డ నెక్కరును దెలుపరైరి.

వేఱొ — అమ్మాయి! నేనొకటి చెప్పెదను. నీప్రేమబంగారయ్యోఁగాని నీవు పోయి పిలిచికొనిరాకుము.

ఉ. ఒక్కకుమారుఁడంచు మనకున్నది చాలునటంచు నెందఱో
మక్కువచేత భావిగతి మాటఁదలంపక చిన్నవారలం
బ్రక్కను బాయఁజాలరు నిరంతర మొక్కడ యుండునో సుతుల్
పెక్కురఁ గాంచఁడో చదివి పెంపునకెక్కుట వారి నొప్పదో.

సిద్ధాం — అగునమ్మా నాకొక్కటితోఁచుచున్నది.

చ. నినుఁగనుఁగొన్న యప్పుడతనింబిరివెట్టును బ్రేమ విద్యకుం
గనుకని నట్టువచ్చు; నొక కాలము, నిన్మఱపించి యొక్కడే
చనఁగలఁడేమి లోఁపకిఁకఁ జాలును విద్యయటంచు నందునిం
దును జెడి నీను వెంటఁబడుఁ దోఁటలు దొడ్డులు సంచరింపఁగన్.

వేఱొ — శాస్త్రాధ్యయనము పండ్రెండేండ్లని చెప్పుదురు. అది మందబుద్ధులకొఱకుఁ జెప్పంబడినది; ఏమందువా?

మ. గురుభార్యాపరిచర్యలో సగము లోఁగన్ గడ్డిగాదంబుఁదే
నరుగుం గొంత కుమారు నెత్తుకొనఁగా నొంగొంత యిట్లన్నియుం
బెరయున్మందులు నేర్చుచోఁ; జఱుకులా విద్యార్థులేయున్నచో
గురులే కార్యముఁ జెప్పనీఁను మగువం గోపించు నాయాతఁడున్

సిద్ధాం—విద్యాయోగమున్న నీకొడుకు దీనింబట్టి యీయా
ఱు సంవత్సరములలోఁ బూర్తిచేసి యుండును.

వేఙో—అబ్బే, అతని కాతేండ్లేల? ఇంక నేదో క్రొత్తవిద్య
నేర్చికొనుచుండును.

సిద్ధాం—అమ్మా! కష్టపడినన్ని దినములు కష్టపడవు.

ఉ. పండితుఁడై కుమారుఁడొక పార్థివునిం గనఁబోయినంత నే
నిండదె నీగృహంబు పరునింగననక్కఱ లేదు హాయిగా
నుండెదు; నాదుజోస్యమున నుంచుము గౌరవ మొక్కకొంత నీ
నొంపుదలంపకీ పదనునుంకుము నీగృహమందు నెమ్మదిన్.

విధవ—అయ్యగారు ఎవ్వతెనో యదృష్టవతిని మనస్సున
నుంచుకొని నన్నోదార్చుచున్నారు.

సిద్ధాం—ఓర్చుకొమ్ము. దురదృష్టవంతులైనఁ గలకాల మొక్క
రీతిగా నుండరు.

వేఙో—చదువుకొనువానిం జెఱుపవలదని చిన్నదానవైనను
నిన్ను వేఁడుచున్నాఁడను.

విధవ—ఇంతటియుపదేశము చేసినవారింతవఱ కెవ్వరును లే
రు. మీమాట లేల కాదనవలయును.

సిద్ధాం—ఏదో మామాటమీఁదఁ గొంత విశ్వాస ముండనిమ్ము
నీవాఁడు దానవు. పిమ్మట రెండింటికిఁ జెడి పేకొడుకు నిన్నెట్లు కాపా
డఁగలఁడు? నిన్ను మోసగించిన మాకేమిలాభము.

విధవ—నానోట బురుగులు పడవా. మిమ్మట్లు తలంతునా.

సిద్ధాం—

చ. నలుపురిలోన నాతఁడు మనంబున సిగ్గువడుం ద్విజుండునై
తెలుఁగయినం బరించుటకుఁ దిన్నగ నేరఁడయేని వానికిం

గలుగునె గౌరవంబు కలకాలము పీడునె లేమి వానికె
ట్టులు కుతుకంబు పుట్టును జదుల్ గణుతింతురు దాని నీగతిన్

విధవ—అదియెట్లు బాబుగారూ?

సిద్ధాం—మీరెఱుఁగ లేదో ఒకబుద్ధిశాలి—

ఉ. తాత నిరక్షరాస్యుఁడుగదా గడియింపఁడె మేటివిత్తమూ
ఖ్యాతియె నాకుఁ దండ్రికిని నబ్బెను విద్య యెఱుంగనంతనే
చేతులు లేవొ; పూర్వమొక చిన్నఁడు మాకులమందు నొజ్జచేఁ
జేతను గొట్ట బెంగగొని చెల్లెను మాకది యచ్చిరాదనున్.

వేశ్యా—సాయంసమయమైనది. మీరు శివాలయమునకు రారా?

సిద్ధాం—రారాయని నెమ్మదిగా బతిమాలుచున్నావు. రాక చేయుపని యేమి. అమ్మాయి! రా; రమ్ము—జేపు చూచుకొందము.

(నిష్క్రమించుచున్నారు.)

ఇది ద్వితీయాంకము.



కళింగగంగు

తృతీయాంకము.

(ఇరువురు దంపతులు పక్కలపై వేఱువేఱుగాఁ బ్రవేశించుచున్నారు)

(తెరలో రోదనము)

"నాయనా! ఇన్ని దినములు దిక్కుమాలిన దానిం జేసి మీ యమ్మను వీడి యెట్లుంటివిరా! మీయమ్మ చచ్చినను సరే యను కొంటివా!"

భర్త—(లేచి) ఓయ్! ఆఁ! నిద్రపోవుచుంటివా? (భార్యను లేపుచున్నాఁడు)

భార్య—(చటాలున లేచి) ఆ! ఆ! ఏమి! ఏమి! (అటునిటు చూచి) అయ్యో! లేపివైచినారా! ఏదో యూరు పెండ్లికి వెళ్లినామఁట. అక్కడ—

భర్త—కలకుఁగాళ్లు, జెంబునకుఁ జేతులు నుండవు, కాని యెవ్వరో గొల్లుమని యేడ్చినారు—వింటివా.

(మరలఁ దెరలో)

"ఏమే, మతిపోయినదా! చాలులెమ్ము! వచ్చినాఁడని సంతోషింపక యేడ్చుచున్నావా? ప్రేమచేఁ దల్లి కేడ్పువచ్చును! అందఱు

నిద్రపోవుచున్నారు—ఎదిగెడు వేళ నూరందఱు లేచున శ్లేల గోల మెత్తెదవు.”

భర్త—ఎవ్వరది, ఇంతాఁక నెవ్వరో గట్టిగ నేడ్చినారు?

భార్య—మొన్న దాశారామములోఁ జదువుకొనుచున్నాఁడని యెవ్వరో చెప్పఁగాఁ దమ్ముని బంపినది. ఒకవేళఁ దీసికొని వచ్చినాఁడేమో.

భర్త—ఓహో! భీమిగాని మాటగాదు?

భార్య—ఇంకను భీమిగాఁడేనా; బాగుగనుండదు. చదువుకొని పండితుఁడై మన యూరికి వన్నె దెచ్చినాఁడు.

భర్త—ఎవ్వరును వినలేదులే—మనవాండ్రు కుఱ్ఱవాఁడు గనుక—వాని యొద్ద నట్లందునా;

భార్య—వినుఁడు—పెండ్లియఁట. కల వినుఁడు చెప్పెదను. ఆకలలో నిదియే గొడవ—

భర్త—వానిని దెల్లవారి చూచి వత్తుముగాని. యేదీ కల—

భార్య.—అపుడెంతో పెద్దదిగాఁ దోఁచినది; గాని, యిప్పుడు రెండుపుంజెల మాటలలోఁ దీరిపోవును. మేనమామ” మీయమ్మ యేడ్చుచున్నది. రమ్మని బతిమాలినా”డట.

భర్త—ఏమనినాఁడు? రానని నాఁడా; ఊఁ యెత్తి తలపై వేయబోయినాఁడా?

భార్య—మీరును వెఱ్ఱియేనా! చదివినవాఁడుగాని మూర్ఖుఁడుగాఁడు. చిన్నతనము తలఁపునకు వచ్చి—నాకు వేములవాడలో నుండ నిష్టములేదు; మాయమ్మనే యుందు రమ్మని చెప్పినాఁడఁట—

భర్త—బోడిగోడలలో బొమ్మలాట. ఈయూర నెందుకు; తల్లిని వాఁడెక్కడనున్నను బోషింపఁగలఁడు.

భార్య—ఇవి నాకలలోని మాటలు—

భర్త—ఇఁక నీ కేల యోసుకు? ప్రత్యక్షముగానే చూచి జరిగినవి తెలిసికొనవచ్చును.

భార్య—ఏమిజరుగును—మీ రేది చెప్పినను విరుద్ధమే.

భర్త—ఏమియునుగాక, యెఱుఁగనివానివలె నటించునా?

భార్య—లేదు. కడుపుదింపి కాళ్ళపై వైచికొందునా? అయ్యో! యింతకును విషయమేది?

భర్త—కుంతీదేవిమంత్రమువలె భీమేశ్వరునికి మ్రొక్కికొనిన మ్రొక్కు ఫలించినదని చెప్పుము.

భార్య—తరువాత వినుండు. తల్లి దాక్షారామము వెళ్లినదఁట. దేవుని నెదుటఁ బెట్టుకొని నిజము చెప్పుమన్నాఁడఁట—

భర్త—తల పొట్టలోఁ బెట్టుకొన్నదా; మీతండ్రిపై తాయివి సరి యడుగుమన్నదా!

భార్య—నయమే, మనకందఱకు సిగ్గువచ్చునట్లు నచ్చఁజెప్పినదఁట.

భర్త—నాకేకాదు. నాయూరివారికందఱకు నిట్టే యున్నదా?

భార్య—నన్నడిగితిరా, యది యుత్తమురాలు. నాకుఁ దలంపునఁ దాఱుచున్నది. వారును మనమును శివరాత్రికిఁ గోటిపల్లి వెళ్లినాము. తీర్థమునాటి కది స్నానము చేసినది—మన మింటికి వచ్చి మామగారి తద్దినమునాఁడు నన్ను పొరుగింటికిఁ బొమ్మని యత్తగారు పనిచేసికొనుచుండఁగా నేను వీధియరఁగెక్కినాను. కోడికూఁతవేళ.

భర్త—ఇరువదియేండ్లనాఁటి మాట యిప్పటిదానివలెఁ జెప్పుచున్నదానవు.

భార్య—మఱియిప్పటిమాటలా—కావుననే మీకీసూత్రములు మఱపునఁబడినవి.

భర్త—ఈ యాదు లెక్కలు వద్దు వ్రాసికొని కూర్చుందుమా?

భార్య—ఈ యాదు లెక్కలే మనకుం దలవంపులు తేం బోయినది! కులము చెడంబోయినది. విష్ణుచక్రి మద్దురాకున్న నేమగునో.

భర్త—చెప్పుము; చెప్పుము; నీదేదో క్రొత్త దారి—

భార్య—పాతదారియే—వినుండు కంబళి ముసుంగు పెట్టుకొని నేనరంగు మీందనె యుంటిని- గొల్లుమని మీరు భీమనాథమునకు ధనుర్వాతమని వేరో వెల్లంకో యని పరుగెత్తినారు—అయ్యో! తద్దినమాయని యత్తగారు తలుపుమూసికొని పరుగెత్తినారు.

భర్త—సరి; తెల్లవారినదిగదా, లెమ్ము. అన్నియు నక్కడనే వినవచ్చును.

భార్య—ఆం! ఈసోదె వచ్చినవారియొద్దనెల్లం జెప్ప గూర్చున్నారా !

భర్త—అడుగుట కెవ్వరు కూర్చున్నారు.

భార్య—నాకుం దెలిసినమాటలివి.

భర్త—అట్లయిన, వీండు కడుపునం బడిన పిమ్మట భీమనాథము మరణించెనందువు.

భార్య—తెలియనివారేమనుకొన్నను నాకుం దెలిసినదింతే.

భర్త—మఱి భీమేశ్వరుండే తండ్రియని చెప్పుకొనుట యెట్లు కలిగెను?

భార్య—మీకేమి పిచ్చియా, వెఱ్ఱియా ? ఆలాగేయనుండు. భీమేశ్వరుండే తండ్రియనుండు. ఎక్కడనైన గురువుపేరు, తాతపేరు దైవముపేరు పెట్టుకొందురుగాని శుద్ధమూర్ఖులైనను దండ్రిపేరు తనయునకుం బెట్టుదురా? తల్లిభక్తికొలంది దేవునిపేరు పెట్టినది.

భర్త—దిక్కులేనివానికి దేవుండే తండ్రి.

భార్య—మనకుమాత్రము దేవుఁడు తండ్రి కాఁడా? రామయ్య తండ్రి యనుటలేదు? వెక్కిరింతలకు తలయుఁ దోఁకయుఁగలదా!

భర్త—సత్యమే. సుతిముట్టికింవదంతు లేలపుట్టవలెను.

భార్య—మనము వర్ణభ్రష్టులము కాకుండుటకును దానిప్రఖ్యాతి దేశమున వ్యాపించుటకును—అనికొననిందు—ఏకట్టెను నిప్పుండి నాకట్టెయే కాలును. నిజము దేవుఁడెఱుఁగును.

భర్త—(చూచి) వెలుఁగేవచ్చినది. కట్టెవంపు పొయ్యిదీర్చినది. మనసందేహములకు మనమే సమాధానము చెప్పుకొంటిమి—బాగు.

భార్య—ఎఱిఁగియున్నదాని కొఱకరి నడుగనేల. కాని, నొకవిషయమున్నది.

భర్త—అదియేది?

భార్య—పండితుఁడై యమృతవాక్కులు గలిగి భీమేశ్వరుని కటాక్షమున నాడినదియాటయుఁ బాడినదిపాటయు నగుచున్నదని కలలోఁ దెలిసికొంటిని—అది యెంతవఱకు సత్యమో—

భర్త—నీకల యెక్కడనో పెండ్లి; దానికి దీనికి సంబంధము—

భార్య—సగముసగము విని సంబంధము నెట్లుచెప్పఁగలరు.

భర్త—పెండ్లికిని,—ఆడినదియాట— పాడినదిపాట—దీనికిని సంబంధమెవ్వరు గలిపెదరు.

భార్య—పెండ్లిలో నాడినదియాట కాఁగూడదా?

భర్త—ఇట్టి మాటలు నాకును వచ్చునుగాని కలలో దీనికి సంబంధము చూడనిమ్ము—

భార్య—సదస్యమునాఁడు సంతర్పణము జరిగినదఁట—భీమన్న మడిగట్టుకొని వంటపందిరిలోనికి వచ్చెనట—ఎవరో విస్తరియొద్ద గూర్చుండి పరిషేచనము చేయునపుడు పీడపాత్రేయుఁడన్నారట.

భర్త—తరువాత?

భార్య—కోపించి లేచిపోవుచు, మీయన్నమంతయు సున్నము, మీపప్పంతయు నుప్పుకావలయునని పలికిపోయెననియు, వారందఱు బతిమాలికొనిరనియు.

భర్త—అది సుసత్యముకావచ్చును. పద్యరూపమున నేరాజు నోయాశీర్వదించిన నైశ్వర్యముపట్టుట—తిట్టినహీనదశవచ్చుట—యిట్టివానింబట్టి యమృతవాక్కుల సంగతి తెలియవలయును.

భార్య—లేకేండు. బొత్తిగాఁ దెల్లవాఱినది.

భర్త—నాకింకొక సందేహము బాధించుచున్నది.

భార్య—మీ మాత్రబాధానివారణము నేనుజేసెదను. చెప్పుఁడు. చెప్పనక్కఱలేదు. నాకే తెలిసినది—చెల్లెండ్రను మోటుదనముగా గొందఱు హాస్యముజేయుచుందురు మాపెద్దతండ్రికొడుకు మాపినతల్లి కూఁతును హాస్యమాడుచుండువాఁడు.

భర్త—అన్నకుఁ జెల్లెలికి హాస్యమా,

భార్య—అదితోఁ సాగను. మొద్దులాగున నెదుటనున్నాఁడు. నీమొగమున బొట్టులేకున్నను భయములేదని పల్కువాఁడు—అదియేదో గొప్పయని కొందఱుభావింతురు.

భర్త—పరుషముగానే యున్నది—మృదువుగా లేదు.

భార్య—మగఁడుబ్రదికియున్నదాని నిట్లుహేళనము చేయువారుండఁగా మగఁడు చనిపోయినపిమ్మట విధవాగర్భమునుండి పుట్టినపిల్లవానిని వరుసకు మేనమామలు—విధవకొడుకాయనుటకు వింతపడనక్కఱలేదు.

భర్త—చక్కఁగనే సందేహము తీర్చితివి. కావచ్చును. మనమే తుమ్ముకొని మనమే చిరంజీవియనుకొంటిమి. అయ్యో! పొద్దెక్కినది లెమ్ము.

భార్య—లేదు,—లేదు. కోడికూతవేళ—ఇంకొక గడియ పండుకొన్న మంచిది—(అని నవ్వుచు లేచుచున్నది)

(నిష్క్రమణము)

(భీమకవి—గోవిందశర్మయుఁ బ్రవేశించుచున్నారు.)

భీమ—గోవిందా! ఇట్టివి యేమైనను దగులవలయునుగాని ప్రతివిషయమున నేదియో శ్లేషార్థముండనేయుండును. అన్నింటికిం దగిలినయెడల లోకమాఁగునా—పట్టినదెల్ల బంగారుకావలయునని వరము కోరినపూర్వరాజు చరిత్రము వినలేదా?

గోవిం—ఎత్తుకొనిన కొడుకుఁగూడ బంగారు ప్రతిమయయ్యె నఁట.

భీమ—అల్లే చిక్కువచ్చునుగదా!

గోవిం—లోకులు చెప్పుకొను మాటలు—మీరు సప్తగోదావరములోని మండపములోఁగూర్చుండి "వదంతి" యనియో "కథ్యతే" యనియో "ఉచ్యతే" యనియో సంస్కృతముఁబలికి దానికిఁ దెనుఁగర్థము చెప్పుకొనునప్పుడు ఉచ్యతే పలకపడుచున్నది యని పల్కితిరనియు నపు డామండపము ఱాతిపలక యొకటి పడియెననియు—

భీమ—అజ్ఞానుల కల్పనములోని నిస్సారమది—

శా. ఏరైఁనన్నగరా! పదంబు సరియా! యిల్లానె? నీయిల్లు బం
గారౌ రాయన నౌనె! లగ్నమును నక్షత్రంబు నింద్వ్యాక్షర
ప్రారంభంబును జేర నెగ్గు లొదవుఁ బర్యాయరీతి న్నుడు
ల్నేరన్వాల్వుమనంతిలో జరుగఁదుల్యుండాతఁడౌ నీసుతోఁ

గోవిం—పదంబు సరియాయనిన నర్థమేమి?

భీమ—పదశుద్ధివలదా? పలుకఁబడుచున్నది—ఱాతిపలక పడుచున్నది. రెంటికిఁ భేదముం గనిపెట్టుము. అది యకారమధ్యము—సబిందుకము. ఇది యకారమధ్యము—నిర్బిందుకము.

గోవిం—(తనలో) విద్యాగంధము లేనివాఁడనగుటఁగదా యిట్టి స్వల్పభేదముంగనుఁగొనలేక యడిగితిని— నాకంటె శుద్ధనిరక్షరకుక్షులు ముందు బైలుదేఱవచ్చును—వారికి నేను బెట్టినదే భిక్ష.—

భీమ—సోముఁడు పోయినతావున నేమైన నిట్టిచిత్రముండిన నుండవచ్చును. నిరర్థకమని యెఱింగియు బహుదూరములో విడిచివచ్చితిమి పాపము! గుఱ్ఱమును, సీతను బెట్టి చెప్పిన పద్యములో-

సోమ—(ప్రవేశించి) రాజన్నవాఁడే రాజు; కవీశ్వరులన్న భయములేనివాఁడీతఁడొక్కఁడే. ననేమిరా గుఱ్ఱమును విడువనని భీష్మించినాఁడు. (పరికించి) ఇదె మనవారిక్కడనేయున్నారు. (నడచును.)

భీమ—ఇదిగో సోముఁడు! గుఱ్ఱమునిచ్చినాఁడా?

సోము—పద్యమునకుఁ బాటలకు భయపడను—సంగీతమునకుఁ జింతకాయలురాలవు. వచ్చినదారినే పొమ్మనినాఁడు.

భీము—ఒకరిద్దఱు నన్నిట్లు పరీక్షింపవలసినదే. అప్పుడుగాని నా సత్తువ నాకుఁ దెలియదు.

క. శ్రమపడి జ్యోతిశ్శాస్త్రము
సమితప్రజ్ఞులను జేరి యభ్యాసంబే
ను మహాసూత్రాంశంబుల
నుమశాపము లెగిరిపోవ నొనరింపనొకో.

గోవిం—పార్వతీశాపము సత్యము కాదా?

భీమ—సరిగాగుణించుటచేతగాక తప్పినవానికన్నింటికి జోస్యులు పార్వతీశాపము నతుకుచుందురు.

సోమ—ఆహా! ఆరాజుధైర్యము—సోతరాజే పట్టినపట్టువిడువలేదు. తమ్ముఁడేదోచెప్పఁబోయిన- వట్టిమాత్రను బిగిరించునట్లు చేసి నను నన్నికవి యేమియుఁ జేయలేఁడనియెను.

భీమ—అదిగో, ఏదియోకల్పించినారు. ఇఁక తేఁపుచచ్చినవానిని బ్రతికించెనని కల్పింతురు.

గోవిం—మనయశ్వముపోయిన నేరాజైననిచ్చును- తనయశముపోయిన- దానికి నాకతుమున్నదా.

సోమ—మనకేమి; యీసజ్జనగరమున నేమికావలసినను దొరకును.

భీమ—నా కదియును సందేహామే. ఇక్కడ ప్రవేశము, ప్రయాణమును మంచిలగ్నమున బడలేదు.

గోవిం—పాప మీరాజునకుఁ గూడఁ బరరాష్ట్రభయము కలిగినదఁట.

భీమ—అహిభయ పరభయములు రాజునకుఁ దప్పవు.

సోము—అహిభయమనఁగా—పాములభయమేనా?

భీము—కాదు-పరభయమనఁగా నితరరాజులవలన భయము; అహిభయమనఁగా స్వపక్షజనులచేఁ గలుగుభయము.

సోము—(గోవిందునితో) చూచితివా; అక్షరజ్ఞానము లేని మన తెలివి తేటలు-గ్రచ్చకాయలాటలో వెక్కిరింతలు జ్ఞప్తియందున్నవా-

గోవిం—నేనిందాఁక నిల్లే ప్రప్పాలోఁ గాలువైచితిని; భయము లేదు. ముందు ముందు నోటికివచ్చినదెల్లఁ గవిత్వమని-యుద్గ్రంథముల యర్థమును సంప్రదాయములను మఱచు జనులుపుట్టెదరఁట-

సోము—స్వాములవారి పీఠమునకు దక్షిణలు ప్రోగుచేయువారి వలె భోజనపుష్టిచే మనమీయనయొద్ద సర్వజ్ఞులవలె విఱ్ఱవీగుచుందము; ఆక్షేపింపకుండఁ జల్లగబోధించినాఁడు.

గోవిం—ఇప్పుడు కాలినమట్టి కాలనిమట్టి కలిసికొనదు-

సోము—సగము కాలమునకు చదువుకొనక మన్నుగొట్టుకొందుమా.

భీము—ఈరాజునకుఁ గష్టకాలమును బరులకు మేలును గనఁబడుచున్నది. (ఆలోచించి)

ఉ. రాజకళింగగంగునకు రాజ్యవినాశము శోచుచున్న దే
యోజనఁజూచిన; న్మనము నూరకపోవుట మేలుగాని య
వ్యాజములైన పద్దెముల నంపెద నాతని మేలుగోరి యే
రాజును లేదు కాదనినరాజ్యములున్నవె పండితాళికిన్.

గోవిం——(తనలో) ఇక్కడ నాకు సంశయమే. కళ్లుపెళ్లుమనున ట్లే యున్నది.

భీము——(ఆకాశమువంకఁజూచి) సోముఁడా! ఆకును గంట ముఁ దెమ్ము.

సోము——(తెచ్చియిచ్చుచున్నాఁడు)

భీము——(వ్రాయుచు) సరి- ఇక్కడఁగూడ నపశకునమా! గం టము బ్రద్దమొనదైనది- ఈగంటము నాయుఱలోనిది కాదా?

సోము——ఇది నాది- నిన్ననే నూఱినాఁడను.

భీము——నీగంటము నాకు వ్రాయదు- నీవైదువ్రేళ్లుపట్టుదువు- నాయిత్తడిపూసగంటముం దెమ్ము. పోనీ——(అని వ్రాయుచున్నాఁడు)

గోవిం——(తనలో) ఆతనిమేలుగోరి వ్రాయునదియేదియో మో పికపట్టి చూడవలసినదియే.

భీము——(వ్రాసి) గోవిందా! ఈసారి నీవు పొమ్ము. సమయము చూచి రాజునొద్ద కీ పద్యములను బంపుము.

గోవిం——అట్లే- (అనిపుచ్చుకొనిపోవును)

సోము——గోవిందుఁ డిప్పటికి రాజద్వారముచేరును.

భీము——మొదటిపద్దెముకంటె రెండవది కొంచెము స్వాతి శయమును- అవినయమును జూపుచున్నదా!

సోము——కొంచెమట్లేయున్నది.

క. “శాపానుగ్రహపటువును
రాపాడెడుకవుల నెత్తిఱంపంబనఁగా
భూపాలసభలఁ బూజ్యుఁడ

నా పేరే భీముఁడండ్రు నరవరసభలన్."

ఇందు రాజనింద లేదు గాని—

భీము—కానియేమిటి- సర్వనిందలుఁగలవు నీవు చెప్పవుగాని-

సోమ—నాకిందలిచమత్కారము లట్టె తెలియలేదు.

భీమ—చమత్కారములు లేవు.

సోమ—అట్లయిన నిందను లేవు.

భీమ—పెసరపప్పు పద్యమేనా?

సోమ—కావలసిన ముక్కలున్నవి. పణముగానే పడినది.

భీమ—ఇప్పటికవి రాజసన్నిధిని జదువఁబడవా?

సోమ—ఇంతసేపా! తిరిగియే వచ్చుచుందును.

భీమ—ఈపై పద్యము క్రొత్తది కాదు.

క. తెలుఁగాధీశునిసభలోఁ
జళుక్యనరనాథుసభను జదివిన దే యీ
వలఁ దోఁచె శంక కాస
మ్ములు కంగానేల దీనికొక దానికినై.

సోమ—అంతయులుకుట కేమున్నది- సత్యమే గదా.

చ. కవులన నెన్ని పుట్టువులు గాంచిన నర్హులుగాని వారలే
కవులము మేమటంచుఁ గడు గర్వమునం దెగఁద్రుళ్లుచుండఁగాఁ
గవులకు నెత్తిఱింపమవు గావొకొ రాజుల పూజనందవో
భవకరుణాపరిభావుఁడవు వ్యర్థములౌనొకో నీదువాక్యముల్.

భీము—ఆఁ! అన్నియు సార్థకములగునా? అట్లయిన నింతవంత యేల- రాజధనాగారములోని రెండు సంచులు మనయింటికి రమ్మనిన రావా.

సోమ—మనకుఁ గొఱంతయేమి- వంతయేమి.

భీము—కొఱంతయే- వంతయే- ఏమందువా?

మ. ఎవఁగో రాజునుజేరి వానికృపచేఁ గృత్యర్థనిర్మాణమో
వివిధచ్ఛాత్రగణంబు దిద్దుటయొ హృద్వ్యథిన్ భవచ్ఛేద్యునా
శివునిన్నిల్పుటొ కాక యిల్లిలును వాసిం గోలుపోఁ దిర్గుటో
కవియన్వానికి నెత్తివ్రాఁతయిదియేగా వంత వేయున్నదే

సోము—కవికి వంతయేమి? కవిగౌరవము రాజునకు లేదు.

భీమ—గౌరవ మెవ్వఁడు చూపుచున్నారు. లేదు పొమ్మని కుక్కవలెఁ గొట్టెదరు- చూడలేదా.

శా. ఏదీపెట్టుమనంగలే దొకతృణంబే నీయలే దూరకే
కాదే బందెలఁబెట్టి గుఱ్ఱమును నన్నా! గౌరవం బెక్కడో
వాదం బాడఁడె పోతరాజు కనుమా వంతౌగదా యిద్ది మ
ర్యాదా నే యిటువిప్రసొమ్మునునె భోజ్యంబీ మహీజానికిన్

ఇంక నిక్కడ నేమిపుట్టునో- మా దేశమునకు వచ్చినపండితులకు గంటాలపన్నున్నదనునోయేమో- ఏఁటి తెచ్చినసొమ్ము వీరికిక్కడ నిచ్చిపోవలసిన ప్రసంగము రాకున్న మంచిది-

సోమ—అట్లనఁడుగాని- యుద్ధమధ్యము-

భీమ—కావుననే సమయముగా దింకొకప్పుడు రమ్మనవచ్చును. ఏమందువా!

క. సామర్థ్యము నెఱుఁగరు నా
నామంబే యెఱుఁగరింక నానాస్థలభూ
స్వాములు క్రొత్తగ భీమా
రామముఁ జెడఁదిట్టినదియు రాలేదిటకున్.

సోమ—అద్దె! కోపింపకుఁడు మనవశమేదియుఁ గాదండరే! భీమవరము నెట్లు నశింపఁదిట్టినారు?

భీమ—నేనందుఁ బెద్దనుగాను; ఆపురప్రారంభముహూర్తము స్థిరలగ్నమున జరుగలేదు.

గోవిం—(ప్రవేశించి తలవాంచి యుండును)

భీము—నీముఖమే చెప్పుచున్నది; తలయెత్తుము.

సోము—రాజదర్శనమైనదా?

గోవిం—రాజద్వారమున కీవలనే యుంటిని.

సోము—పద్యములు లోని కెట్లుచేరినవి?

గోవిం—కవులకుఁ బండితులకు నిది సమయమని పెదవివిఱుచుచునే యొకఁడు కొనిపోయినాఁడు.

సోము—ముందీసేవకుల యడ్డంకులే యెక్కువ—

భీము—అట్లనకుము- సదా రాజద్వారమునందుండు సేవకులకు సమయాసమయములు తెలియును.

సోము—నీవు దానిని కవివిషయము కానటులు పంపవలసినది.

గోవిం—నన్నుఁగూడ నసద్వ్యాపారమునకు దిగుమంటివా.

భీము—ఊఁ! ప్రత్యుత్తరముం దెల్పుము.

గోవిం—దానిమీఁదనే త్రిప్పి వ్రాసినారు- చూడుఁడు.

భీము—ఇది మంత్రిగారివ్రాలు- రాజానుమతంబున-

గోవిం—రాజెఱుఁగునో, యెఱుఁగఁడో సందేహమే.

సోము—మంత్రి నిర్బంధమున రాజు సమ్మతించియుండును

భీము—అది యెట్లు ?

చ. గురుకవికోటియన్నఁ జెవిగోసికొను న్నృపుఁడంచువింటి నే
నరయఁగవచ్చినాఁడ సుదినమ్ములు గావివి నాకు వానికిన్
వరపుడు మంత్రిమాన్పినను వారణసేయునె! యుద్ధమందు నె
వ్వరుభుజియింపరో పనులుఁ బాటులుఁ జూడరొ యింత మాఢ్యమా

గోవిం—రాజు పండితులను గారవించు నన్నది మెఱమెచ్చులకె గాని మనస్ఫూర్తిగఁగాదు.

సోము—నిజముగాఁ గవులకుఁ బండితులకుఁ రాజాస్థానముల గౌరవము జరగుచున్నది.

గోవిం — లేదనియే నేను దలఁచెదను.

భీమ —

మ. వరజాంబూనదరత్నభూషణములశ్వశ్రేణి యాందోళికల్
పరమానందముతో నొసంగెనని గొప్పల్ వ్రాసి భూషింతురి భూ
వరులం బాడితు లంకలోఁ బరకపాల్ పాత్రత్వల్ప సంతోషుల
ట్టిర నా సందడి దీరరమ్మనుట ఘట్టబుద్ధ్యంతలీనాఁటికిన్.

ఏమి చేయవచ్చును, కాలము కర్మము రెండును గూడిరావి.

గోవిం — ఎక్కడను గలదియే. వేయునునూటపదార్లు శుల్కము లిచ్చి, కట్నములిచ్చి పెండ్లిండ్లు చేయువారు పాన్పుమీఁదిపాత్రతగుడ్డ చాఁకలికీయక యాఁకుబడుచుదని లాగికొందురు.

సోమ — చాఁకలివానికంటెఁ బురోహితుని —

గోవిం — అది మఱియుం జిత్రము — సువర్ణమంత్రపుష్పము — సువర్ణమంత్రపుష్పమని పలుమారు చేయుచాఁచువానికి — కానింక కానిండని పరిక్కవారనుచుందురు — కానియే వానికి —

భీము — ఇప్పుడు చేయవలసినది —

గోవిం — ఈమంత్రికి బుద్ధిచెప్పిపోవుట —

సోమ — రాజునకుఁ దెలియునట్లు చేసి యీసందడియేదో తీఱనిచ్చి మరల వత్తము.

భీమ —

చ. తొలుతనె చెప్పనే మనము దుష్టముహూర్తమునం దువచ్చినా
రలమని, మంత్రిఁదిట్టినను రాజును దిట్టినఁ గార్యమేమి నా
యలుకయె కాని; కారణము లారసియుం; బరరాజునొత్తుడుల్
దలమసివిందు నన్నియు విధాత్రవశంబులు చెప్పనేటికిన్.

(ఆలోచించి) కానిమ్ము — ఈకొన్ని పద్యములనుగూడఁ బంపి మఱియింటికిఁ బోదము — రండు —

(నిష్క్రమించుచున్నారు)

— ఇది తృతీయాంకము —

కళింగగంగు.

చతుర్థాంకము.

(రాజకళింగగంగు—రాణియుఁబ్రవేశించుచున్నారు.)

రాజ—(దీనవదనముతో) దేవీ! మొదటినుండియు నీసందేహములే నన్నుఁ గ్రుంగఁదీసినవి.

రాణి—నాథా! ఇంకను దేవీపదము నాకెక్కడిది. పుట్టగోఁచులుపెట్టుకొని మట్టితట్టలు మోయుచున్నను గొండలు తమకుఁదామే దొరగా రనికొనినట్లు నేనీపదమునకు దూరంబనైతిని.

రాజ—(చేయిపట్టి) దేవీ! మనుజునకుఁ బేరులు ధనధాన్యముల కలిమిలేములం బట్టి మాఱునందువా? కృతాభిషేకవు నీవెన్నఁటికిని నాకు దేవివే—

రాణి—బిచ్చమెత్తుకొనుదాసికి లక్ష్మీనామమువలె నాకు బరువుగానున్నది. (దీనముగ) నామాటలన్నియు గడ్డిపోఁచక్రిందఁ గట్టినారు. నేను జెప్పుట లేదా.

రాజ—నీవేమనుకొన్నను మంచిదియే—

ఉ. సంగరసంగతిం దగిలి స్వాంతము పెక్కుఁదెఱంగులైన నే
భంగి వినోదముల్ జరుపవల్దనియుండితి మంత్రిచేసి నీ

యంగద కాలవాలమగు నట్టివిధానము స్వామిసాక్షి; యీ
సంగతి నే నెఱుంగ గ్రహచారదినంబులు తప్పశక్యమే.

రాణి—కడచినదానికి వగచిన నేమిఫలము. సర్వస్వాతంత్ర్యములు మంత్రికిచ్చి మీ రూరకున్నా రనుటయే మన యాంగదకు మూలము.

రాజు—అగును. నీవనవలసినదియే.

రాణి—శివశివ! అనుటకు నేనెవ్వతెను. మీరు రాజ్యము చేయుచున్నఁ బట్టపురాణి నగుదును. బిచ్చమెత్తుకొనుచున్న మండమోచికొనివత్తును.

(తెరలో శతఘ్నిమ్రోఁత)

రాణి—(ఉలికి) ప్రజపురుషునకు నాఁడుదియనిన లోకువైనది. స్త్రీబుద్ధిస్త్రీబుద్ధియని చెవినిబెట్టరు.

రాజు—నీమహార్ఘ్యమునకుఁ బ్రతిమహార్ఘ్యము వహింపక తప్పదు. నేనీసందర్భమున నేమియు నెఱుఁగను. నేనాకవీశ్వరునిఁ బొమ్మన లేదు. సందడితీఱినపిమ్మట రమ్మన లేదు. నేనేమియు నెఱుఁగను.

రాణి—(కన్నులు తుడిచికొనుచు) ఈదుర్లంఘ్యమైన కాలమునైన నెఱుఁగుదురా.

రాజు—బలద్విరోధికృతమైన దాని నెఱుఁగుదును.

రాణి—పండితకవికృతమైనదాని నెఱుఁగరా?

రాజు—ఏదిముందో నీ వెఱుఁగుదువా.

రాణి—యాదవకులవినాశనమునకు బ్రాహ్మణశాపముముందా, గాంధారిశాపముముందా?

రాజు—మొదటిదేయని యెల్లవారికిఁ దెలియును.

(తెరలో మరల శతఘ్నులధ్వనిపిమ్మట)

రాజా! రెండును రెండును—

రాణి—(బెదరుచు) ఈయుపశ్రుతి యేమి? ఓభీమనాథ! (అని చేతులుజోడించి యాకసముసంకఁ జూచును)

రాజు—ఆపల్కినది మనరాముఁడు.

చ. పడమటిచాయఁ గొండఱును బ్రాగ్దిశఁ గొండఱు వీళ్లుదీర్చిరి
క్కడమఱియక్కడం గలది గాటపుసాహిణిమూరుసేన యో
బెడిదపు రాయలంపినదొ వేగమ యూరసి రాఁగఁ బంపని
ప్పుడుచని వచ్చు రాముఁడది పోలిచి రెండును రెండునంచనన్

రాము—(ప్రవేశించి) రాజా! రెండును. రెండును రాజా!

రాణి—శీఘ్రబుద్ధిఃపలాయనమ్మనునది తప్ప మనకిఁక నాధారమేది?

రాజు—(తనలో) ఈమె దుఃఖాతిశయమును నోర్వఁజాలక నన్ను రాజాయని యుపాలంభించుచున్నది. సమయము—దేహియని లక్ష్మీపతికి బిచ్చము పెట్టిన బలిచక్రవర్తి గాడిదరూపుదాల్చి యుముకఁ దినుచు సింద్రుని యుపాలంభములకు సహించినాఁడు.

రాణి—త్వరలో నుపాయమాలోచింపుఁడు

రాజు—ఇదివఱకే యాలోచించితిని. మఱియిపుఁడు క్షత్త్రాపకర్షతోఁ బనిలేదు— రామా!

చ. ఒకరొకరెత్తివచ్చినను యుద్ధమునన్ సరిదాఁక నేర్తురే
యొకరును వీరిలోన నది యోజనచేసియొ కట్టుగట్టి మా
ఱుకొనఁదలంచి రింతట మఱుంగుట లెస్సయ కాని వేఱుగా
దొకరికిఁ జెప్పకుండుఁడును నోపికపట్టి పెనంగి చూడుఁడా.

రాము—హామహారాజ! నవలక్షకళింగాధీశ! ప్రతిదిన శతశివాలయార్చనమైనను నిన్నుఁ గాపాడ లేకపోయెనదా? హాకళింగపట్టనమా! నీవనాథవగుదువని యేజ్యోతిష్కుఁడును జెప్పలేదు. హా! ప్రజలార! మనమెంతనిర్భాగ్యులము. హాభగవతీవంశధార! సత్యసంధుఁడు

మా రాజునకిట్టి యవస్థపట్టినది. ఇఁకవర్షములు కురియవు. నీకు మాకన్నీటి ధారలతోఁ గలుషమగుటయే.

రాణి—రామా! నిన్ను మేమో దార్పవలసివచ్చినది.

రాము—మిమ్ము విడచి మేమెట్లుందుము.

రాజ—ఇట్టి విచారమునకిది యసమయము. మమ్ము తెల్లవాఱకుండఁ బురంబు వెడలింపుము- తామసింపకుము.

రామ—హా! ఎంతపాపాత్ముఁడను. మిమ్ము నేనా యీనగరము వెలువరించువాఁడను! ఇన్నిదినములు జీవించి దియింకకా ?

రాణి—దైవము వెడలించుచున్నాఁడు. అతనికంటె మహత్తరప్రభావముగల మీమంత్రిగారు.

రాము—ఆహా! మంత్రిశేఖరా! ఎంతకుఁదెచ్చితివి!

రాజ—చ. వెతపడఁబోకు రామ! పదివేలవిధంబుల మమ్ము నెవ్వఁగే
మతినడుగన్వచింపకుము మంత్రిని దూఱకు మాకు నేడ్వా
న్నతవిధిదాటలేము కవినాథులొనర్చినదేమి లక్ష్మిశా
శ్వతమొకొ హెచ్చులొచ్చులవి చక్రముపోలిక కుందనేటికిన్

రాము—మహారాజ! మీరెక్కడికేగునదియు నాకే తెల్పలేదే! నేనెవ్వరికి దెల్పుగలను. నేనజ్ఞానిని- ఎటులనఁబోయి యెటులంటినో- మీయొద్ద నేనవెఱ్ఱిమొఱ్ఱిమాటలన్నను మీరు మన్నించుచున్నారు.

రాజ—నీవునేర్పరివి కావుననే మాయొద్దనీకు మన్ననగలుగుచున్నది.

రాము—నాయనుగమనమున కొడంబడవలయును.

రాజ—నామాటవినుము. మేమెందుఁబోవునదియు నీతోఁదెల్పము. నీవెట్టులెవ్వరితో నాడినను భయములేదు. కాని, మమ్మిఁ బురంబు వెడలించినది పరులకుఁదెల్పకుము. నిమేలుమఱవను నీవిందే యుండుము.

రాము—నేనెట్లుందును. నాకేమియుఁదోఁపదు.

రాణి—ఒకరిద్దఱకంటె గూఢవాసమునకుఁ బలువురున్న—మనకుఁ బాండవులకువలె నేమిదైవసహాయమున్నది?

రాము—హా దైవమా? నీసంకల్పమునకడ్డు లేదు. నీవు తీర్పువ్రాయుటకుఁ గలము పట్టితివా యొక్కటితుడుపు రాదు. ఈసూర్యప్రతాపుని, ఈచంద్రముఖిని గూఢచర్యను ద్రిప్పఁ దలఁచితివి. నీవు పట్టు నెగ్గించుకొందువు. నీవిలాసమిది. ఆభరణములు తీసివేసిన యానవాళ్లెన్నినాళ్లకు మాయును. చీ! అభాగ్యపునోరు-మణిప్రతిమలకు మసిపాఁతలా. ఎంతచీఁకటిలో వీరిని దాఁచెదవు. దేవీ! మహారాజు వేఁటనెపంబుననైన గుట్టలు మెట్టలు మెట్టియున్నాఁడు. అది యిపుడుపకరించు. నీవుక్రొత్తగా నభ్యసించెదవా?

రాణి—అందఱును బుట్టువతోనె యభ్యసింపరు. కొన్నియిట్టివి దైవము నేర్పును. ఎన్నఁడైన నీవుకంటఁదడి వెట్టితివా ఇంతకరుణముగా నేడ్చుట నీకెవ్వరు నేర్పిరి!

రాము—హా! నాప్రాణము లీమేను వాయవు!

రాజ—(విచారముతో) ప్రజలు రాజునకుఁ బ్రాణము. ప్రజలం బాయుచున్న నాకీదశయిట్టిదని చెప్పవలయునా?

రాము—మహారాజ! ధైర్యశాలికి నీకిట్టిదశ ప్రాప్తమైనదా? మేము పుల్లియాకులము లెక్క యేమిటి-

రాణి—నాథా! మీకుధైర్యము పుట్టినా మనము నెగ్గలేము. నేనేమో యాఁడుదానను గనుక—

రాజ—దేవీ! యిపుడు నీకును నాకును భేదమేమి?

ఉ. బాహుబలంబు సూపి యిరువాగును రా సమరంబొనర్ప ను
త్సాహము లేదు, కారణము సత్కవివాక్యము, పోకయున్న నా
సాహిణిమారుఁడేనియును సాహసికుం డల రాయలేనియుం
ద్రోహులునై పరాభవముతో వెడలింతురు నిక్కమింతయుం.

రాణి—మఱియింకఁ దడవేల! అష్టనష్టబలశాలి బ్రతికియుండిన సుఖములు పడయవచ్చు నని పల్కినాఁడు. సమయవిశేషము.

రాజ—సమయాసమయము లెంతటి ధైర్యశాలికినిగలవు. శ్రీకృష్ణుఁ డిరువదియాఱొక్క-రాజుతో నోడిపోయెను. మన లెక్క-యేమి? రామా! మాయిరువురవస్త్రభూషణములను నీవు భద్రపఱుపవలయును. మాకు రెండు మలినవస్త్రములం దెమ్ము; క్షణకాలములో నన్నిపనులను గావలయును (అని నగలొల్చుచున్నాఁడు.)

రాణి—(భూషణములందీసి కన్నులకద్దుకొనుచున్నది.)

రాము—(మలినవస్త్రములం దెచ్చి) ఆహా! హరిశ్చంద్రునకు నక్షత్రకునివలె-మీకు నేను-

రాజ—నక్షత్రకుఁడేమియుపకారమొనర్చెను?

(రాజును రాణియు నిరలంకారులై మలినవస్త్రములం దాల్తురు.)

రాము—హా! నాయేలినవారా! నాకన్నులు దించుకొనిపోవేమి? నేనేమిచూచుచున్నాఁడను. కాలవైపరీత్యము! గుడ్డిగచ్చకాయలంతలేసి కన్నులుండి- నేనేమిదురదృష్టశాలిని-

రాజ—ముందు నీవీకన్నులతోనే మమ్ము మేలుగాఁ జూచెదవులే.

రాణి—చాలును. విచారముడుగుము అన్నిటినిమూటగట్టుము.

రాము—(మూటగట్టి) ఇది నాపాపపుంజముమూటగాని మీ మీభూషణములుగావు. ఓ యాభరణములార! మిమ్ము నేనుభరింపఁజాలను. ఇంక నాచే మీ రెట్టి కార్యముం జేయింపనున్నారో?

రాజ.—(రాణితో) పండ్లన్నియుఁగోసివైచినను సహకారలత స్వభావసుందరము.

రాణి—వర్ణనమునకిది యవసరముగాదు. విధివశమును వర్ణించుటకు—

రాము—(మూటనెత్తిని బెట్టుకొని) నాకేమిసెలవు?

రాజ—రమ్ము రమ్మింకను గొంతచెప్పవలసియున్నది.

రాము—ఓనానిర్భాగ్యపు జెవులార! మీరిన్నిదినములున్నందుకు మీకుఁదగినశిక్ష యింకనున్నదఁట (రాజుతో) మీజీర్ణ మలినవస్త్రములు, నాకీరాత్రివేళఁగూడ మీశరీరములఁ జూడనొప్పకున్నవి.

రాజ—అజ్ఞాతవాసమున కిట్లే యుండనిమ్ము.

రాము—ఇదియును నాయదృష్టమహిమయేనా?

రాణి—మనయందఱది సమానాదృష్టమె.

రాము—నేనంతటి యదృష్టవంతుఁడనేని మీతో వెన్నాడియే వత్తును. పైఁగా నీభూషణాదులను గాపాడుట యొక్క కష్టతర కార్యము.

రాజ—దీనిచే నీవు మాకంటె గొప్పవాఁడవు.

రాము—మీయెంగిలికూడుదిను కుక్కకంటె హీనుఁడను.

రాజ—ఓర్చుకొమ్మోర్చుకొమ్ము-కాలమతిక్రమింపరానిది.

రాణి—మాటలకెడలేదు- నడచుచుఁజెప్పుకొందము.

రాము—తల్లీ! నీకెంతటి ధైర్యముపట్టువడినది?

రాజ—బ్రహ్మభేద్యముగానుండవలయునుజుమా!

రాము—మహారాజ! ఏవిషయము?

రాజు—ఈవిషయము (చెవిలోఁజెప్పును.)

రాణి—.రండు రండు. చుక్కపొడిచినది.

రాజ—ఇపుడు మనమీదికనున్న పర్వతమెక్కి దిగవలసియున్నది. వనప్రదేశములోనే మనకుఁ దెల్లవాఱవలయును.

(పరిక్రమించుచున్నారు.)

రాము—(ప్రవేశించి) అద్దిరా! ఆరంభశూరత్వము! ఆయమ్మ మహారాజుకంటె ముందే పర్వతగుహలుదాటి పొదలుసొచ్చి యీప

మనుమీఁదినుండి యీపమునుమీఁదికి సింగంపుఁబెంటివలెఁ జిప్పినదాఁటి రాజువిచారము కొంతతగ్గించినది. "భార్యాసమేతుఁడై యున్నవానికెంతలాపదలయ్యును నెఱుకపడవు"— మంత్రిపై దోసమారోపింపరాదు. ప్రజలయదృష్టము—ప్రజకేమి— సేవకులది—అట్లనవలదు. సేవకులకెప్పుడును దుక్కిటెద్దుదేశాంతరమే. మంత్రియదృష్టమే మంచిది కావలయును. సరి; యీవిచారముకంటెనీవిచారమెక్కుడుగా నున్నది. వారివస్త్రములను భూషణములను మూటఁగట్టి యీక్రింద జాగ్రత్తగా ఆతిచాఁపలలోఁబెట్టి పూడ్చిపెట్టితినిగాని యీనిక్షేపమునకై నాకు ధైర్యముచాలకున్నది—ఒకరిసొమ్మును గాపాడుట బహుకష్టము. ఒకక్షణమైన నేనెందును గదలిపోవుటకు మనసొప్పకున్నది. ఎవరికిఁ దెలియును—పెట్టినవాఁడెఱుఁగునురా నిక్షేపము—అనియితరులకుఁదెలియకపోయినను మమ్మిన్ని బాధలకుఁబాల్పఱచిన పరరాజులనిర్జించుదాఁక—నాస్వామిభూషణములను—వారు మరలఁదాల్చుదాఁక—నాకునిద్రపట్టను. ఇన్నిదినములాయుర్దాయమిచ్చిన మాలదైవము నాకంతవఱకు సీయదా! ఈయకున్న నంతకంటె మాలదైవము జగంబునఁ గలదా! విద్యుత్ప్రవాహమువలె నాబుద్ధి యింతలో మూఁడులోకములు దిరిగివచ్చినది. ఎంతవెదకినను వేఱొకయుపాయముకనఁబడ లేదు. పురముసొచ్చుటకుఁబాలుపోదు (ఆలోచించి)సరియే; యిప్పటికి వారడవిదాఁటి యేపల్లెయోచొచ్చి—ఎండకు-వానకు—ఇల్లా, వాకలియా-వారు పాపము, పంచలఁబడియుండ నేనూరుచొచ్చిసుఖపడవచ్చునా? వారిని మరల సింహాసనమెక్కింపవలయును. లేదా నేనిక్కడనే నశింపవలయును: మహారాజనినట్లు పెద్దల యాశీర్వచనబలముండెనా పండితవాక్యము సహాయముగ నాకట్టియదృష్టము పట్టుభాగ్యమునకుఁ దగిన యుపాయము నాకిక్కడకేవచ్చితోఁచును. కావున నేను సన్యాసివేషమున నీనిక్షేపముపైఁగూర్చుండి కొంగజపము చేయుచుందును. నాపరిచర్యకై

వచ్చునెవ్వరివలననైనఁ బరరాజవృత్తాంతము తెలిసికొందును. ఈడొంకలు, వృక్షములు, నన్ను రక్షించును. ఒకనాఁడు రెండునాళ్లుగాని పదిమందికిఁ దెలిసినపిమ్మట నెవ్వరో కాయగసరుల దెచ్చిపెట్టెదరు. ఇంటికంటె గుడిపదిలము-ప్రాణరక్షణముకంటె నీరహస్యరక్షణము తలకుమించినబరువైనది. (పరిక్రమించును)

(చెట్టుక్రిందనొకసన్యాసి-యిరువురు పురుషులుప్రవేశించుచున్నారు)

సన్యాసి—(కన్నులు మూసికొని కూర్చుండును)

ఒకపురుషుఁడు—(చూచి) ఎవ్వరు! ఇక్కడనొకక్రొత్తవాని.

సన్యా— (తనలో) అయ్యో! నాక్రొత్తవానివేషము వీఁడు కనిపెట్టెనా?

రెండవపురుషుఁడు — ఈతఁడు క్రొత్తవానిగాఁడు - పురాణముని.

సన్యా—అమ్మయ్య! ఈపుణ్యాత్ముఁడెవ్వఁడో వానిమతి త్రిప్పివెచుచున్నాఁడు. వెఱ్ఱినమ్మకమేగాని పరిశీలన మెఱుఁగనివాఁడు!

ఒక—ఈయుద్ధమునకు ముందీ చెట్టుక్రింద నెవ్వరును లేరు.

రెండ—ఈయన నిట్లుండనిమ్ము; యుద్ధముగొడవయెత్తి నావుకొంచెము చెప్పుము.

ఒక—చప్పగాఁ జల్లాఱినది.

రెండ—ఎవరుగెల్చిరి; ఎవ్వరోడిరి?

ఒక—గెల్పునకేమి, యోటమికేమి—మామహారాజు దేవీయుతుఁడై యేసహాయముననో కోటవిడిచి తప్పుకొన్నాఁడు.

రెండ—తెలిచినిలు కుక్క సొచ్చినది.

ఒక—కాక—పరాక్రమహూ బండలా!

రెండ—అంతటి కళింగరాజుపై నెత్తివచ్చుటే పరాక్రమము.

ఒక—ఒక్కఁడై వచ్చిన నట్లే. అసూయచే—

రెండ—సాయము దెచ్చుకొన్నాఁడా? ఎవ్వరు తోడువచ్చిరి?

ఒక—రాయల పరివారమఁట.

రెండ—రాయలనిన—ఏ రాయలు?

ఒక—చరిత్రాత్మక విషయము నన్నడుగకుము. కవుల విషయము రాజుల విషయము నగాధము. ఒక్క దానికి నిజమైన చరిత్రము దొరకదు. వారు వ్రాసికొన లేదు—మనకు దొరకదు. దీని కేదో వెఱ్ఱి మొఱ్ఱిగాఁ జెప్పెదనుగాని—

రెండ—సాహిణిమారుఁడను సందేహమా? నిజమే. సాహిణి మారులిద్దఱు- నన్నయ్యలిద్దఱు- భీమన్న లెందఱో—నాగవర్మలిద్దఱు. ప్రతిభాషలో నిట్లేనఁట—

ఒక—అగమ్యగోచరము! కన్నులయెదుటనున్న వారిని మన మెఱుఁగము. గ్రంథములలోని వారిగతి—

రెండ—సరిసరి. యెవ్వరో యొక సాహిణిమారుఁడిపుడు రాజు.

ఒక—అయ్యో! వానియహంభావము చెప్పనలవి కాదు.

రెండ—నదుమంత్రిపుసిరి కహంభావమే లాంఛనము.

ఒక—ఇదియెంత కాలము!

రెండవ—ఏమో నీయాశీర్వాదము.

ఒక—తన్నుఁదాఁబొగడికొనినఁ దన్నుకొనినట్లే.

రెండ—ఒకరిని నిందించిన నుమ్మివెట్టుకొనినట్లే.

ఒక—అదియె చమత్కారము.

రెండ—చెప్పుము చెప్పుము.

ఒక—గంగుల ప్రభుత్వముగాదిది- కాళింగుల ప్రభుత్వముగా దిది. అనిమెత్తిపాడుపులఁట.

రెండ—గంగులదెబ్బచవిచూచియున్న నట్లనువా?

ఒక—మాఘమహారాజే జీవించియున్న నెప్పుడో రుచి చూపించును.

రెండ—ఎక్కడనో సమయమునకై వేచి జీవించియే యుండును.

ఒక—నీమాట చల్లఁదనము—(మానింగాంచి) ఈమహాత్ముఁ డేల యీదుష్టభూమిలోఁ గాలు వెట్టినాఁడు?

రెండ—దుష్టులకు బుద్ధి చెప్పుటకేమో!

ఒక—మాటలాడఁడు—బుద్ధి యెట్లు చెప్పును. వీనినాదరించు స్వభావము దుష్టుల కెట్లు గల్గును.

రెండ—అట్టియపుడే సులభముగాఁ జెప్పవచ్చును

ఒక—నాయొద్ద నొక భక్ష్యమున్నది. నోటికందింతునా?

రెండ—అందిమ్ము-తినినచో నేను విసరెదను.

ఒక—(భక్ష్యము నోటఁ బెట్టును)

రెండ—(విసరుచున్నాఁడు)

సన్యా—(భక్షించుచున్నాఁడు)

ఒక—ఎంతవఱకు నిజమో-కొందఱుమానులు నిత్యమును గంగా స్నానము చేసివచ్చెదరఁట—

రెండ—చెప్పలేము. అయియుండును. వారొకరు మెత్తురని మెచ్చవలెనని వినోదములు చూపరు. వారిని నిందింపనేల?

ఒక—అట్లనకుము. కొందఱు గంటలో నూఱుమందికి వంటచేసి నాఁడనిన— బియ్యముకడుగుటకెంత కాలము— ఉడుకుటకెంత కాలము— అన్నినీళ్లు పొయ్యిమీఁద నెంత కాలమునకుఁ గాఁగునని లెక్కలువేసి కుశ్శంకలు చేయుదురు.

రెండ—రాఁబోవు కాలము కుశ్శంకల కాలమే కాని— చేతనైనవాఁడొకఁడును బని చేయు కాలముగాదు.

ఒక—చేసినవారిపై నాక్షేపణము— మంచి కాలమే.

రెండ—సమర్థులాక్షేపించిన నది వృద్ధి కేమూలము.

ఒక—ఈసన్న్యాసి మాకళింగంగు నాస్థానములో నుండఁదగినవాఁడు

రెండ—ఆయన యిపు డెక్కడనున్నాఁడో. ఎట్లున్నాఁడో.

ఒక—వారిలోఁగూడ కాఁబుఁ డనుసేవకుఁడొకఁడు—

రెండ—వారి నేహూలనైనఁ గూర్చుండఁబెట్టి యుపచారము చేయుచుండవచ్చును.—

సన్న్యా—(తనలో) ఈనిర్భాగ్యున కంతటియదృష్టమా.

ఒక—(చూచి) ఈయన మొగము చిన్నఁబోవుచున్నది.

సన్న్యా—(తనలో) నానిష్ఠ చెడుచున్నదేమో—కానిమ్ము—సంతసించెదను.

రెండ—(చూచి) ఈయనముఖము వికసించుచున్నది. మహాత్ముల వినోదములు.

ఒక—కావుననే వారి శరీరయాత్ర యనుకూలముగా జరిగి యాహారము నోటికడకు వచ్చును.

సన్న్యా—(తన) కడుపులోనికే పోవును.

రెండ—ఈయనకుఁ బ్రదక్షిణము చేసికొని పోవుదమురమ్ము; పొద్దెక్కినది. ఇంకొకసారివత్తము.

ఒక—ఈరాజుప్రభుత్వమున నాకు రాత్రియుఁ బగలును దెలియుటలేదు. పొద్దుమాటయే మఱచితిని.

రెండ—నీకంతశ్రమముగానున్నదా?

ఒక—నాకె కాదు—దేశమునకంతకును.

రెండ—దుష్టపరిపాలన మిట్లేయుండును.

ఒక—ఒకదానికి నా కొడలు మండుచున్నది.

రెండ—దేనికి?

ఒక—ఈనడుమఁ బగటివేసగాండ్రువచ్చిరి. పొట్టకై కొన్ని వేసములు వారు వేసిరి. ఒక్కనాఁడొక్క బక్కకోమటి వేసము—ఒకనాఁడు బోసిబాఁపని వేసమును దాల్చి రాజదర్శనమునకు వచ్చిరి.

రెండ—మెచ్చి యేమైన నిచ్చినాఁడా?

ఒక—ఇచ్చినచో వాండ్రు సంతసించుచుఁ జెప్పుకొనరా?

రెండ—ఈయకున్నను జెప్పుకొనుచుందురు.

ఒక—నీవును నేనును గాము. రాజుగదా!

రెండ—ఏమనియెను—డబ్బియనివాఁడు ముందుపడవనెక్కను.

ఒక—నీవు రాజకళింగగంగు వేసమును దాల్చి వచ్చితివా, బహుమానమిచ్చెదనని పంపివైచెను.

రెండ—వారెట్లు సమ్మతించిరి?

ఒక—వారిదర్శన మెన్నఁడును జేయలేదు. జీవించియున్నవారి వేసములు వేయుట మావృత్తికి భంగమని చెప్పినారు.

రెండ—రాజేమిచేసినాఁడు.

ఒక—అతఁడు మృతప్రాయుఁడే—(నోరుమూసికొనును)

రెండ—ఆహా! ఇట్టిమాటలు పరులనినను మనమనుకరింపరాదు.

ఒక—శాంతము పాపము!

సన్యా—(తన) ఓరోరి మూఢుఁడా! నీవురా మృతప్రాయుఁడవు. మారాజు సాహిణిమారునకు మారటమిత్తిరా.

ఒక—(చూచి) చూడుమీయనముఖమెఱ్ఱవాఱుచున్నది.

రెండ—మనమాటలు వినియెంగాఁబోలు.

సన్యా—(దుఃఖమును సూచించును)

రెండ—చూడుము! దుఃఖించుచున్నాఁడు. మునీంద్రులకు సుఖదుఃఖములు లేవందురే.

ఒక—లేకపోవుగాని, సుఖదుఃఖములు సమానమందురు.

సన్న్యా—(తన, నేను మానినైనపుడుగదా. మీరెవ్వరో వెఱ్ఱివారు! నేను మీరనుకొనినంతటివాఁడను గాను. కానిండు, మీసంభాషణము నాకుఁ బనికివచ్చును. (నవ్వు గనఁబఱచును)

రెండ—తర్వాత నేమి జరగినది?

ఒక—కళింగగంగురూపమిది యని పటముం దెచ్చిచూపెను.

రెండ—పటముం గాంచి వేషము వేయు తెలివి వీరి కెక్కడిది?

ఒక—ఇంకొకసారి దర్శనమునకు వచ్చునపుడు సిద్ధముచేసికొని వత్తుమని చెప్పిపోయిరి.

రెండ—గర్వోక్తులు—భంగకారణములు—రమ్ము పోవుదము. ఈమునిసంగతియేమిటి—విడిచిపోదమా—పూర్వాశ్రమములో వీని నెక్కడో చూచియుంటిని.

ఒక—నీవు రాముఁడనుకొనుచున్నాఁడవు.

రెండ—అచ్చున దింపినట్లున్నాఁడు.

సన్న్యా—కొంపమునిఁగినదిగదా!

ఒక—ఆమహారాజెందో పోయినాఁడని విరక్తిచే నిట్లుండినాఁడా! ఊః—పగదీర్చికొనఁ జూచునుగాని యిట్లూరకుండఁడు.

సన్న్యా—మీకడుపుచల్లగాఁ దేల్చిపొండు. కర్ణరసాయనములగు మీపలుకులు వినిననన్నధోగతి పాలుచేయకుఁడు. దుష్టనృపాలునకుఁ దెలిసెనా చిక్కులు పెట్టును

రెండ—ఏమనినను మంచిదే—వాని నోటిలోనుండి యూడిపడినాఁడు.

సన్న్యా—నీకడుపు కందపెరడుగాను—నీవెవ్వఁడవో నాప్రాణముమీఁదికిఁ దెచ్చులాగున్నావు.

ఒక—రాముఁడు కానేకాఁడు—అతఁ డేమూలనున్నాఁడో రమ్మురమ్ము—మనదారిని మనము పోవుదము

రెండ—అగును. వాళికిట్లు ముక్కుమూసికొని కూర్చుండు సమయమా యిది!

సన్యా—(తన, మీారావలకుఁ బోయితిరా నేనిందుండి లేచిపోదును. నాయనలారా! లేచిపొండు. తెప్పల సందున నుండి మిమ్ముఁ జూచి యాసవాలు పట్టినాఁడను. మీామేలు మఱవను. బాబులారా! పొండు. మీారు వేత్రిహస్తులు—మీా ప్రయోజనము పగటివేసములనాఁడు నాకుఁ గలదు.

ఒక—రమ్ము—రమ్ము—

(నిష్క్రమించుచున్నారు)

—ఇది చతుర్థాంకము.

కళింగగంగు

పంచమాంకము.

(రాముఁడు ప్రవేశించుచున్నాఁడు)

రాము—వీరియిండ్లు వేయిండ్లకు మొదలగుఁగాక! వరహాలకెత్తుకెత్తయిన మాటలు చెప్పినారు. వారట్లుపోఁగానే నాకొంగజపమొకమూలకు నూకినాను, (నవ్వుచు) చూచినవారందఱును ఏ భూతమునో, దయ్యమునో గాజుకుప్పెలోదింపి యిక్కడనెవ్వరో భూతవైద్యులు స్థాపనచేసినారనుతలంపున నక్కడకు వచ్చినవారెల్ల భయపడులాఁగున నగలపాఁతుమీఁద తాళ్ళు గట్టగాఁ బోసినాను. చూచినవారందఱుఁ జెటియొకతాయి, తలకొక చింపిగుడ్డ దానిమీఁదఁ బడవైతురు గాని తిర్వారు— అబ్బ! నా కాళ్ళు తాళ్లవలెఁ బరువెక్కినవి. పట్టుదలచేతనే గాని యెన్నఁడు నిన్ని క్రోసులు నడచినాఁడనా, ఎంతనడచినను దఱుఁగదు. ఆసుకుమారు లెట్లు నడచినారో! నేనొక వేళ దారితప్పితినా, లేదే ! యిది భీమమండలమే. మొన్న రాతిరి చెందుర్తిమఠములో నిదిరించితిని. నిన్న దాటినది యేలేఱు-నేఁడిదిగో సాగరసంగము కడనున్నాఁడను. ఆమహారాజు చెప్పినట్లు వేములవాఁడలు పెక్కులుండవచ్చును. పేరులునూరులు నొక్కరీతిగా మనుజులనేకులుండవచ్చును. దాక్షారామము ప్రాంతమునఁ గలవేములవాడకే పోవుచుంటిని. భీమేశ్వర

లేదక్షైననుండవచ్చును. "ఘనుఁడన్వేములవాఁడవంశజుఁడ దాక్షారామ భీమేశనందనుఁడన్" అనిభీమకవి చెప్పికొనినట్లు నన్నీవేములవాడకే గదా, రమ్మని చిట్టచివరఁ దెల్పినది. భీమకవులనేక ముండవచ్చును. కాని భీమేశముకొడుకు భీమకవి మనకుఁ గావలయును. నన్నియభట్టారకునినాఁటికి మురారికవినాఁటికి సీభీమేశ్వరుఁడు ప్రసిద్ధుఁడు—రాజుగారన్నమాటలేగాని నేను నానోట నుచ్చరించితినా—బెస్తవాఁడు సంస్కృతశ్లోకములు నాటకములోఁబఠించినట్లుండును. అయినను—నేనందును—విభీషణుఁడు శ్రీరామలక్ష్మణులతో, సీతామహాదేవితో "ప్రణమ్యతామయమాంధ్రవిషయలక్ష్మ్యాః సప్తగోదావరీనా హారకలాపైకనాయకో భగవాన్ భీమేశ్వరః" అని చెప్పినాఁడఁట—యీప్రదేశమును గూర్చి—వారుచెప్పినట్లు మొన్ననే శివరాత్రి గడచినది. ఎక్కడఁ జూచినఁదట్టులు—గోడిగలు—రాజయోగ్యాశ్వములు—బ్రాహ్మణులు—కన్నులపండువుగానున్నది—ఇప్పటికిఁ గోటిఫలి, ముక్తేశ్వరము, ద్రాక్షారామము సేవించి వేములవాడకుఁ జేరియుందురు. ఈరాత్రి వారిని, గలసికొందునా? ఇంతకు నామహాకవి యూరనుండవలయును. (నిష్క్రమించును)

(ప్రవేశము—రాజు-రాణి—భీమకవి)

భీమ—(వర్ణించి)శుక్లపక్షప్రారంభము కావున మఱియును—రేజీఁకటివానికన్నులట్లు—తొలుతఁజిమ్మచీఁకట్లు—అయ్యో! మాటలవెంబడిని మఱచితిని—గోవిందా! మాయమ్మ రొట్టె తినకుండ నాకై కాచుకొనియుండును. నేనేగెదను. (కేకవైచి నడచుచున్నాఁడు)

(తెరలో)

ఒకరు—గీ. మగువ యెందుంటివో రాకు మాను నిలుము!

యిచట గోతులు చీఁకటి-

రెండ—(పడి) యేమి నాథ

గోయియని ముందెచెప్పినఁ గొంతమేలు
గాదె గోతను బడితిని గాలు నొచ్చె.

భీమకవి—(విని) ఎవ్వరది? అఁగఁదియు మాగధాఁడును చీఁకటిలో-

రాజు—(పవ్రే)

గీ. అల్లుఁడా పల్లి కొండ యన్నట్టులయ్యె
నయ్యయో కాలునొచ్చెనే యతివ! కాలు
దివ్వటీ లేక యెన్నఁడు దిగవు పీఠ
మట్టినీవిట్లు నాతోడనై తివిగద.

రాణి—కాలునొప్పికేమి- మంటిచిప్ప చిదికినది. త్రేపటిగతి-

రాజు—నేఁటిగతి చెప్పుము.

రాణి—నేఁటి రాత్రికిఁ గడుపులోఁ గాళ్లుపెట్టికొని పండు కొందము.

భీమ—ఎవ్వరువారు- చీఁకటిలో నాకెదురువచ్చుచున్నారు. ఢీ ఢిక్కులు కొట్టుకొందుము- పాత్రితగోతులున్నవి.

రాజు—ముందుగోయి— వెనుకనూయి-ఎవరయ్యా చీఁకటిలో- మాగ్రిహచారము- క్రొత్తయూరు- చీఁకటి-

భీమ—నీ వెవ్వరు?

రాజు—మీరెవ్వరయ్యా ! బ్రాహ్మణవీధి యెటువైపున-

భీమ—నీపేరెవ్వరు?

రాజు—నే నూరును పేరును మాసిన నిర్భాగ్యుఁడను.

భీమ—ఏల యిట్టి నిస్పృహ- మీరిద్దఱెవ్వరు?

రాజు—మేము వేములవాడభీమకవిచేసిన జోగులము.

భీమ—అతఁడేమిచేయును! దైవవశము- రాజకళింగగంగువా?

రాజు—మీకొకనమస్కారము; ఆమాటగట్టిగాననవలదు. మాకై విరోధులు తంత్రములుపన్నుచుందురు-మీరెవ్వరో చెప్పినారు కారు,

భీమ—ఇట్టియపఖ్యాతికి నిమిత్తమను-- కావునఁ బేరు చెప్పఁ గొనరాదు.

రాజు }
రాణి } —మహాకవీంద్ర! ఎందున్నారు! ఏవీ మీపాదములు.

భీమ—రండురండు. నడువీథిలో నీప్రసంగమేల? నాజాడనుబట్టి యెడమప్రక్కగా రండు- ఇదె మాయిల్లు-

రాణి—ఆపదకడ్డువచ్చిన దైవమునకు నమస్కారము. మిన్నును మన్నును దెలియని యీరాత్రిమాకొఱకే యింకను జంద్రోదయము కాలేదు.

భీము—గోవిందా! దీపము దీపము.

గోవిం—(దీపముం దెచ్చుచున్నాఁడు)

భీము—(సమీపించి) ఇటురండిటురండు. మాయిల్లిది. (రాజుం గాంచి) అట్టిమహారాజున కిట్టి యవస్థ యెవ్వఁ డెక్కడ వ్రాసెనో.

రాజు—బ్రహ్మకల్పుఁడైన కవీంద్రుఁ డొకపద్యములో-

రాణి—కవీంద్రా! విధి నొసట వ్రాసినాఁడు.

భీమ—అమ్మా! పండితవాక్యమని నీవనఁబోవుచున్నదానవు.

రాణి—ఎవ్వరనఁగలరు?

భీమ—నేను నిమిత్తమాత్రుఁడనైనను మిమ్ముఁజూడ నాకు సిగ్గుగా నున్నది.

రాజు—సిగ్గువిడిచి మేమే మీయొద్దికి వచ్చితిమి.

రాణి—మీయట్టివారు మాయూరేలవత్తురు! వచ్చినపు డనాదరణము చేసిన సిగ్గు మాది. మీకేలసిగ్గు.

భీమ—మీరు కడు బడలియున్నారు. పిమ్మట మాటాడుకొందము. ఈయమ్మకాలు నొప్పితీరువఱకు మాయింట నుండవలయును.

రాజు—మీమాటలతో మా బడలిక తీరినది.

రాణి—నా కాలునొప్పి యంతగా లేదు.

భీమ.—గోవిందా! (అని సంజ్ఞచేయును)

గోవిం—చిత్తము—(అనిపోవును)

భీమ— (వారిం గూర్చుండసియమించి) కాలము, కర్మముం గూడినవి.

రాజు—మిమ్ము నిందించినామనుచింత మానవలయును.

భీమ—నీవూరకున్నను లోకమూరకుండదు గదా.

రాణి— చంద్రుఁ డస్తమించుచుండఁగా రాత్రిని నిందించుట యేల?

భీమ—సాహిణిమారుని యేల్బడి యెట్లున్నది?

రాజు—మాయునికిఁ దగినట్లున్నది.

భీమ—అగును; నేను దలఁచినట్లే యుండును.

రాజు—నాపరివారము కకావికలయ్యెను.

భీమ— కానిమ్ము కానిమ్ము.

గోవిం—(ప్రవేశించి) లోనికి దయచేయవచ్చును.

(తెరలో)

సుందరీ! సుందరి! అమ్మగారి నిటు దీసికొనిరమ్ము.

రాజు }
రాణి } —(లోని కేగుచున్నారు.)

భీమ—(వెనుకన పోవుచున్నాఁడు)

రాజు— (ప్రవేశించి) వీరియాదరణమున నా యాయాసము తీఱినది.

రాణి—(ప్రవేశించి) అన్నరసముకంటె నాదరణరసము మేలు.

(తెరలో) అయ్యలార! అయ్యలార!

భీమ—(ప్రవేశించి) ఎవ్వరది?

రాణి—రాముని కంఠమువలె నున్నది.

రాజు——రాముఁడే-రాముఁడే. పండితోత్తమా! ఆపిలుచువాఁడు నాపరిచారకుఁడు.

భీమ——అట్లా! అయ్యో! అబ్బీ! రా! రా!

రాము——(ప్రవేశించి అందఱకు మ్రొక్కుచున్నాఁడు)

రాజు——ఎల్లవారు సుఖులెగదా.

రాము——మీరిందు సుఖులరై యుండుటచేత-

భీమ——అబ్బి! నీవెట్లు వీరిక్కడనున్నారని తెలిసికొంటివి?

రాము——పెద్దలయాశీర్వాదమును నాయమోఘస్వామిభక్తియును దెలిపినవి.

భీమ——(లేచి) రండు రండు. అవ్వల సంభాషింతము-

(అందఱును బరిష్క్రమించుచున్నారు)

భీమ——(ప్రవేశించి) రాజా! మొదటనే చెప్పితిని- నన్ను నిందింపవలదని-

రాజు——మీకంటె మొదటనే చెప్పితిని- అది నాకర్మమని-

రాణి——ఇప్పటి యాదరణముం జూడఁగా మీకెట్టికోపమును లేదని తెలిసినది.

భీమ——చక్కఁగాఁ జూచితిని. నీకు సింహాసనయోగమున్నది కావుననే నాఁటిపద్యము కొంతభావిని సూచించినది-

రాజు——ఈయజ్ఞాతవాసము నాకెంతకాలము?

భీము——సూర్యుఁడు మీనమునకు రావలయును- నీకు భయము లేదు.

రాణి——పండితోత్తమా! నాస్థితి యెట్లున్నది?

భీమ——వెఱ్ఱితల్లీ! త్రాడుతో దబ్బనము.

రాజు——(తనలో)ధైర్యము చాలక యడుగుచున్నది-(ప్రకాశే(నన్నుఁ బట్టి నీస్థితి యుండును.

రాణి—మనస్సమాధానమునకై యడుగుచుంటిని. గూఢా ముష్టి యనుసామెత రాదుగద!

భీమ—మీరు సింహాసనముఁ గూర్చుండినపుడు వచ్చెదను. అపుడు నన్నడుగుఁడు.

రాము—అయ్యగారు! మా కేదిక్కున జయము?

భీమ—వెఱ్ఱివాఁడా! మీముక్కునకుఁ దిన్నగా జయమున్నదిరా.

రాము—మహారాజ! ఆజ్ఞఁగొనిరండు. తెల్లవాఱువఱకుఁ గొంతదూరము నడువవచ్చును.

భీమ—మహారాజ! ఈరాముఁడు చెప్పినట్లొనర్పుఁడు.

చ. మిము నిటు చేసినాఁడనని మీరు తలంపకుఁడయ్యలార! మీ
సుముఖత మిమ్ముఁ బ్రోచు నతి శూరున కేనియు నొక్కచోట వ
చ్చుమగత! మూరుగర్వము మునుంగువరున్ మిముఁబొందు మేలు మీ
క్షమకుఫలంబు గాంచెదరు సంతసమందుచుఁ బొందు వీటికిన్.

రాజు—అంతటివాఁడవైన. ఈరామునే పంపెదను.

భీమ—కాకిచేఁ గాగితమంపుము. మీరు పిలువనేల; అంతదాఁక నిలుతునా.

క. లోపంబు లుండవచ్చును
భూపాలుండన్న లోపములపుట్టయె యా
పాపికినిదోడు బల్విడిఁ
గాపురుషులు బాఁపరింత్రు క్షమియింపఁదగున్.

భీమ—రాజేంద్ర! ఆసమయ మట్టిది. నీవెవ్వరి ననవలదు.

గీ. అనుభవము తక్కువాస్థాను లనవరతము
దిరుగువానికిఁగాక నా తెలివిక్షపుడు
గర్వమలమినకతన నీకష్టసుఖము
లేమి యెఱుఁగను గొ్రిత్తగదా మహీంద్ర.

రాజు—పండితులకుఁ గొ్రత్తవిషయ మెక్కడ.

రాణి—అనేకపండితులగోష్ఠినుండు వారేమిచేసినారు.(రాజును జూచును)

భీమ—నాజ్యోతిషమును బట్టి నాకంటెను దొందరగల నాశిష్యులు కొందఱు బైలువెడలుదురని తోఁచుచున్నది.

రాజ—(తనలో)వారెట్టివారని యధికప్రసంగము చేయఁగాదు?

రాణి—(తన) ఇట్టివి వారే చెప్పవలయునుగాని యడుగరాదు.

భీమ—దాఁచినంతనె పోవునా! ఎల్లవారికిఁ దెలియఁగలదు.

మ. కవియన్నంతనె యేమి యూడిపడెనా గర్వోద్ధతుల్గాక;యొ
క్కవిశేషంబును లేదు, దేహియని డొక్కల్ తెక్కలుం జూపకు
న్న వరాడబ్బులు రావు;ముష్టియిడ రెవ్వార లోకు లుర్విన్ శతే
కవి కాధారము;నాటనాటగల రాజ్యోర్థ భర్తలుం దాతలై.

అట్టిచో, మెప్పించి కసుపులోనియన్నము తీసికొని తినక గర్వించి మిట్టిమీనై పడుచుండుదురు.

రాజ—కవులకే గర్వముండవలసినది.

భీమ—కవులమని విద్వాంసులమని గర్వించుట కాపుట్టినది. చదివినవానికే శాంతము లేకున్న—

రాజ—అది గర్వముగాదు. స్వసామర్థ్యప్రకటనము.

రాణి—ఏలయీమహాత్ముఁడన్యాపదేశమున నాత్మనింద.

భీమ—ఆత్మనిందగాదు. అందఱు నెఱిఁగియుండఁదగినవిషయము.

రాజ—దేవీ! నిజముగా నిది యట్టిదియే.

రాణి—మీరు చెవియిచ్చి వినుచున్న- కవిగాన వర్ణించుచున్నాఁడు.

రాము—అనుజ్ఞఁగొనుఁడు పోదము.

భీమ—మీమనస్సులిక్కడలేవు. నాపురాణము కట్టిపెట్టెదను.

రాజ—మాపైఁ గరుణయుండనిండు.

రాణి—మీపుత్రికపైఁ గరుణయుంపుఁడు. (వెనుకకుఁజూచి) అమ్మా! ఉందునా.

(తెరలో-అమ్మా! బొట్టుంచుకొనుఁడు.)

రాణి—(పరిక్రమించి—కుంకుమ గళమున, మంగళసూత్రమున నంటించుట నటించుచువచ్చును.)

రాజ—కవీశ్వరుని భార్య శుభశకునముం దెల్పినది. రామా! దారిచూపుము.

భీమ—"యశ్శివోనామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా
తయోస్సంస్మరణాత్పుంసాం సర్వతోజయమంగళమ్.
లాభస్తేషాంజయస్తేషాం కుతస్తేషాంపరాభవః
ఆపదామపహర్తారం దాతారంసర్వసంపదామ్
లోకాభిరామం(శ్రీ)రామం భూయోభూయోనమామ్యహమ్॥

గీ. నామమున రూపమున శివుండే మహాత్ముఁ
డయ్యె సర్వమంగళయే మహాత్మురాలు
వారిస్మరియింప జనుల కవ్వారిగాఁగ
సర్వదిక్కుల శుభమును జయముగలుగు.

గీ. ఎవ్వరిందీవరశ్యాము హృదయమున జ
నార్దనుని నిల్పుదురు వారి కబ్బు లాభ
మందుదురు విజయంబును నన్నిపట్ల
వారికెచ్చటను బరాభవంబు లేదు.

గీ. ఆపదల నాపదలఁబెట్టి సుఖలసంప
దలనొసంగెడు లోకసుందరుని దాము

మాటిమాటికిఁ గ్రొల్తు నమస్కరింతుఁ
బోయిరండు శుభంబవిజేయులార !

(నిష్క్రమించుచున్నారు.)

—(రంగము—సాహిణి మారునియాస్థానము)—

సాహి—(పీఠస్థుఁడై) ఎవ్వఁడురా యక్కడ?

సేవ—దేవ! ఇదిగో నుంటిని—

సాహి—మంత్రి నేఁడేల యింతతడవు రాలేదు?

సేవ—దేవా! వార్త వచ్చినది— ఆకస్మికముగా రాత్రి విషజ్వరము తగిలి మూసినకన్నుఁ దెఱచుటలేదఁట.

సాహి—ఇప్పటి కెందును గళింగగంగు నడ పొడ తెలియలేదుగద!

సేవ—ఇంకను జీవించియుండునా! బ్రదికి చెడినవాఁడు.

సాహి—ఆసన్న పరిచారకుఁడు రాముఁడు కూలికి విషముదినునా?

సేవ—వారి పాదములదగ్గఱ బ్రదికినవానికది విషప్రాయము గాదు.

సాహి—ఇవియన్నియు నీయూహలా!

సేవ—మన్నింపవలయును—నాకంతటి తెలివియా? వదంతులు—

సాహి—ఏది యొక వదంతిం దెల్పుము—

సేవ—అవధారు! దేవ! ఒక్కసారి యేలినవారిని దర్శించిన బహురూపనాటకసంఘము వారు— జీవించియున్న వారి వేసములు వేయుట మావృత్తికి భంగమని విన్నవించుకొని యున్నారు—దివ్య చిత్తమునకుఁ దేవలయును.

సాహి—జ్ఞప్తికి వచ్చినది.

సేవ—చిల్లరకొంప లెన్నిదిరిగిన లాభమేమి. రాజబహుమానముంబొందవలయునని—వారు రాజకళింగగంగు జాడలు తీసినారఁట! ఒక్కనాఁటి పగటివేళ—

సాహి—ఏమిజాడలు తీసినారు?

సేవ—దేవా! ఒక్క గుహాముఖమున నొక్క స్త్రీశవము నిద్దఱు పురుషశవములం గాంచినారఁట—

సాహి—అంతటితోఁ దృప్తి యగునా!

సేవ—ఎవ్వరో చెప్పుకొనుచున్నారు. ఆస్త్రీ చిటికెనవ్రేలి యుంగరము—దానిపైఁ బేరు—

సాహి—ఒక్కింత నమ్మవచ్చును.

సేవ—ఏలినవారు పరిశీలింపఁదగును.

సాహి—నేఁడేమి కొలువున కొక్కరును రారు!

సేవ—ఇంత కొక్కింతముందే మనవిచేయవలసినది. సందర్భ మెఱుఁగక వెనుకఁ బడవైచితిని.

సాహి—అది యేది?

సేవ—ఆవేసగాండ్రు నేఁడు ధర్మశాలలో రాజకళింగగంగు వేషమును దాల్చుచున్నారని యూరంతయు నక్కడ మూఁగినది.

సాహి—కళింగగంగు బ్రదికి యుండఁగా నిది జరుగవలసినది.

సేవ—(తనలో) అపుడావంకమీఁద నిపుడీవంకమీఁద బహుమానము నున్నచుట్టునా?

సాహి—సభకుఁ దగిన పౌరుల నుచితస్థానములఁ గూర్చుండఁ బెట్టుము.

(తెరలో) జయ! విజయీభవ.

సేవ—(పలుగెత్తి) ఎవ్వరది, సెలవు లేనిదే యిటు రావలదు.

హాస్య—రాజసేవకునకు జయము! (వంకకఱ్ఱయెత్తి) రాజ ద్వారమునకు జయము! అడబాలవారి చిన్నవాఁడవు. రాజునొద్దఁ దల దిప్పుకొనుచున్నవాఁడవు. ఎత్తెనుగంప—దింపెడుగంప—

సేవ—నన్నుఁ బొగడినఁ బ్రయోజనమేమి.

హాస్య—మీతండ్రిగారి కీర్తి మీయమ్మగారి దాతృత్వము మేమిప్పటికిని జెప్పుకొందుము.

సేవ—మాయమ్మగారి దాతృత్వమునకు, నీవు దగినవాఁడవు.

హాస్య—అట్లనెదవు. కోఁతలకాలములో వచ్చినాము. వెలగ చెట్టుక్రింద మీయిల్లు చుట్టుగుడిసె. దానిలో నీకఱ్ఱవలెఁ గోఁడెత్రాచు పడగ యెత్తి యాడుచున్నది.

సేవ—అందుకనియే మాతమ్ముని పేరు సుబ్బారాయుఁడు.

హాస్య—త్రోఁకకు జేనెఁడు చూచి కొట్టినాఁడను. ఆఱుణాల కోడిపెట్టను-వండుకోరా నాకొడుకా యని చెల్లమ్మతల్లి-ఇచ్చి మీరు మఱతురు.

సేవ—అట్టె నన్నుఁ బొగడవలదు.

హాస్య— దేవుని వరమున్నను బూజారివరము దొరకదు మిమ్మే పొగడవలయును.

సేవ—వేసములెప్పుడు వచ్చును!

హాస్య—ఇదిగో! వచ్చుచున్నది. వెండిబెత్తముల వారి కేకలు వినవచ్చుటలేదా!

సేవ— సెలవు పొందివచ్చెదను. (తిరిగివచ్చి) మీరందఱు వచ్చి మీకుఁ దగిన తావుల నిశ్శబ్దముగాఁ గూర్చుండుఁడు—అయ్యాశ్వ రండు— (లోనికిఁబోవును)

(కొందఱు వచ్చి కూర్చుందురు.)

(తెరలో)

రాజకళింగగంగుమహారాజా! ఆసేతుసీతాచల విదితమహాయశా! సజ్జాపురసుధర్మాఖండలా!

సాహి—సేవకా! ఏదీ సింహాసనస్థుఁడైన కళింగగంగు పటము?

(తెరలో; విరోధిశిరోధికృంతనదీక్షామనోహరా!)

సేవ—దేవా! ద్వారముకడ వేసగాండ్రున్నారు.

సాహి—ప్రవేశపెట్టుము.

సేవ—లోనికి రండు.

హాస్య—(ప్రవేశించి) దేవేంద్రవిభవ! సాహిణిమార! జయము మారసుందరాకార! (అని మ్రొక్కును)

సాహి—వెనుక వచ్చినవాఁడవు కావా!

హాస్య—అతఁడు మా బావ; చనిపోయినాఁడు. చిల్లరవేసములువేయునే నీ పనికి దిగవలసివచ్చినది.

సాహి—తక్కినవారు మునుపటి వారేనా!

హాస్య—రాజేంద్ర! కాలమును బట్టె మనుష్యులును మాఱుదురు. రాజవేషమువాఁడును గ్రొత్తవాఁడె.

సాహి—ఏదీ ప్రవేశపెట్టుము చూతము.

హాస్య—చిత్తము (అనితాళము) పట్టుకొని తకతక తెయ్, తెయ్. తెయ్యాత్తా తళంగుతక.

కీర్తన— రాజు వెడలెను గంగురాజు వెడలెను
కళింగగంగు రాజు వెడలెను
వేత్రహస్తు లిరువంకలఁ గొలువఁగ—రాజు వెడలె.

(అని పాడఁగనే ఆయుధపాణియగు రాజును వేత్రహస్తులును ప్రవేశించిరి.)

సాహి—(అద్భుతపడి పటమువంకఁ జూచును.)

సభ్యు—ఆహా! కళింగగంగుమహారాజే. (అనిసభ్యులు)

సేవ—స్‌స్‌స్సు—సద్దు; మాటలాడవలదు.

హాస్య—సభాస్తారులార! మాకడుపు నిండక మేము వచ్చినాము; మామాటలు ప్రభువుగారికి వినఁబడనిండు.

రాజవేషగాఁడు—శుభమస్తు—అవిఘ్నమస్తు. శ్రీశారదాంబాయై నమః.

"హ్వాత్వాశత్రుం నృత్యంతీచండం
సాచండీవః కల్యాణంకుర్యాత్
దేవేంద్రాద్యాః ప్రీత్యాసంప్రాప్తాః
సంసేవంతే యత్పాదాంభోజమ్.

(అని చేతికత్తి తళతళ జడిపించును)

సాహి—పాటలు పద్దెములువిని చెవులు తడికలు కట్టినవి. కళింగగంగుచర్య లేమైనఁ గనఁబఱుపుము.

హాస్య—స్తోత్రపాఠములు కొన్ని చేయకుండఁ గథవినిపించుట మాకు వాడుక లేదు.

సాహి—త్వరగాఁ గానిమ్ము.

హాస్య—గొప్పవేషములు వేయువాని నొక్క ప్రొద్దుంతుము; రాజవేషగాఁడు కడు బడలి యున్నాఁడు.

సాహి—నీవేమైనఁ గొన్నివినోదములు చూపెదవా?

హాస్య—ఏమిసెలవు? కళింగగంగు పరిపాలనమా, పాఱిపోయిన పటాటోపమా.

సాహి—ఆలస్యమగును. అవి రేపు వినవచ్చును. రాజుచేఁ గొంత కలాపము, వీరరసము నడపింపుము.

హాస్య—చిత్రము చిత్రము. ఏలినవారినోటిలో దేవుఁడున్నాఁడు. మేము సిద్ధపడివచ్చిన భాగము నదియే; మాకు బహుమతీ దొరకును-మేఁ! పెద్దచింబోతు. (అనిమేఁకవలె నఱచుచున్నాఁడు)

సాహి—పొగడికలతోఁ బనిలేదు.

రాజువేషగాఁడు- (పీఠముపైఁ గూర్చుండఁబోవును)

వేత్రహస్తులు—జయ! రాజకళింగగంగుధరామండలేంద్రా? పరరాజమత్తవారణ పంచానన!

సభ్యులలోనొకఁడు—ఈవేత్రహస్తులును మునుపటివారివలెనే యున్నారు- వాఁడు గోపాలుఁడు,

రెండవవాఁడు—వీఁడు కొండఁడు.

మూఁడవవాఁడు—రాజవేషమునకుఁ బరివారము సరిగానున్నది.

సేవ—సద్దు! మాటలాడవలదు.

నాల్గవవాఁడు—నీసందడి యెక్కువగానున్నది. నీవూరకుండుము.

సేవ—(కోపముతో) ఆఁ! ఏమనుకొన్నావు. ఇది సభ!

సాహి—సేవకా! వానినావలకు గెంటు,

రాజవేషగాఁడు—(తనలో) గెంటుటయేనా మోటుఁదనము.

(ప్రకా) పా. భ్రామం భ్రామం భువనతలం

దర్శం దర్శం జగదఖిలం

భూయోభూయః పరిగణితం

విష్ణోర్నామశ్రియతహితమ్.

(సాహిణిమారునివంకఁదిరిగి కత్తి యాడించుచున్నాఁడు)

హాస్య—(దూరముగా లాగుచున్నాఁడు)

రాజవేష—

మ. వివిధాస్థానములందు నాప్రతిభ యుర్వీజానులాలింపరే
కవులుం బడితులెందఱో పొగడరే గర్వాంధులౌ వైరులం
జివ్రకంజేయనె కాల మొక్కగతి నిశ్చింతంబుగా సాగనీ
యవు కష్టంబులు నీసభాస్థలికి డాయంబోయె సర్వాపదల్.

సాహి—సేవకా! జ్వరతీవ్రము తగ్గినచో మంత్రిని బండిపై రమ్మని వార్త పంపుము.

హాస్య—(సంజ్ఞచేయఁగా మంత్రివేషగాఁడు వచ్చును)

సాహి—మంత్రీ! జ్వరముతగ్గినదా.

సేవ—మహారాజ! ఇది కళింగగంగు మంత్రివేషము-

సాహి—అద్భుతము! ఇది వేషమా? జ్వరముతగ్గలేదా మంత్రీ?

హాస్య—ఏలినవారి కటాక్షమున్న నీబంటొంతకైనఁజాలును.

సభ—ఒకఁడు—అచ్చముగా మంత్రియే యీతఁడు.

రెండ—వేషములన్న మాటలా! అరదళము పూసికొని దీపపుఁగ్రీడ నెగురుటగాదు.

మూఁడ—మఱియు నిది రాజాజ్ఞ. రాజుదలఁచిన దెబ్బలకుఁ గొదవా?

సేవ—స్స్స్సు-సద్దు-మాటలాడవద్దు.

హాస్య—(చేతులు జోడించి) సభ్యులార! పాటపాడుదునా? మంగళహారతిపాడితినా మీకుఁ గోపమువచ్చును.

రాజు—సాహిణిమారా!

సాహి—ఏమి యీసంబోధనము!

హాస్య—మహాప్రభూ! కథానుకూలప్రసంగము- పూఁటకు భుక్తి- ఆటకుశక్తి- పాటకురక్తి మాటకు యుక్తి-లేకున్న సభగట్టదు.

రాజు—సాహిణిమారా!

సాహి—(తలయూఁచి పటమువంకఁ జూచును)

రాజవే—సాహిణీమారా!

క. కష్టంబులు గట్టెక్కెను.

హాస్య—కష్టంబులు గట్టెక్కెను

రాజవేష—కష్టంబులు గట్టెక్కెన
నిష్టంబులు దీఱె నింక నీవెదుటఁబడన్
దుష్టుల గర్వంబడఁగెను-

హాస్య—(దానినే వెనుక పాడును)

సాహి—ఇఁక మంత్రిచేఁ గొంత కలాపము నడిపింపుము.

హాస్య-—ఏభాగమున- ఢీనుకవి పద్యములకుఁ బ్రత్యుత్తరము వ్రాయుటకు- ఆపట్టు సెలవా?

రాజు—సాహిణీమారా!

క. కష్టంబులు గట్టెక్కెన
నిష్టంబులు దీఱె నింక నీవెదుటఁ బడన్
దుష్టులగర్వంబడఁగెన
వష్టంభము మాని యేగు స్వర్గంబునకున్

(అని పీఠము మీఁది వానిని క్రిందఁబడఁద్రోసి తెరమాటుఁగున కీడ్చివచ్చి నెత్తురుబట్టలతోఁ బీఠముపైఁగూర్చుండును.

సభ—(ఆశ్చర్యము నొందుదురు)

మంత్రి—(ప్రక్కనున్న పీఠముపైఁగూర్చుండును)

వేత్రహస్తులు—జయావిజయీభవ! జయ! విజయీభవ:

రాజు—భటులార! మనపై వైరుల పక్షమున వచ్చిన యోధుల నందఱింబట్టి బందీకృతులం జేయుఁడు.

సభాసదులార!

క. వినలేదే వృత్తాంతము
కనలేదే స్వచ్ఛముగను గర్వోద్ధతులం
దునుముట యనేకవిధముల
వినిశ్చయంబయ్యె మున్ను పెద్దలచేతన్.

అయ్యలార!

గీ. ఊర్ధ్వమై పీనిపై నెదు రెత్తినాను
కుడిచి కూర్చున్నవానిపై విడిసె దండు
కాలగతికొక్క విధమునఁ దూలి డాఁగి
యిప్పుడీగతి నొనరింప నొవ్వఁగాదె.

హాస్య—(కట్ట క్రిందఁ బాఱవైచి రాముఁడై నిలుచును.)

మంత్రి—(లేచి) నాపైఁగలదురభిప్రాయము పోయినదని యభయ మీయవలయును.

రాజు—నీవేమిచేసితివి? కాలము—మనస్ఫూర్తిగా నిచ్చితిని-మఱి యింక-

మంత్రి—ఈరాముని సంగతి-

రాజు—అమాత్యవర! రాజ్యము దొరకి క్షణకాలమైనను గాలేదు. పరమోపకారియగు రాముని రాజ్యగర్వములో మునిఁగి మఱచితిని.

రాము—(గాళ్లపైఁబడి) అతిదీనుఁడను-నేనెంతవాఁడను! మీదాసుఁడను.

రాజు—దేవియు భీమకవియు నేరీ!

రాము—మనకుఁ గావలసినవానిని మనము తెచ్చికొంటిమి నిక్షేపములోనుండి మహారాణి యాభరణములఁ దెప్పించి యలంకృతమైన యాదేవిని- (చూచి) ఇదె. కవీంద్రులు తోడి తెచ్చుచున్నారు.)

భీమకవి—(రాణితోఁ బ్రవేశించును)

రాజు } — భీమకవికి నమస్కరింతురు.
రాణి }

భీమ—కళ్యాణమస్తు. రాజా!

ఉ. రాముని మోఘబాణమది రావణుపైఁ బలుమాఱు తప్పినా
పాముల జేని కాటునుధ్రువంబుగఁ దప్పను గొన్ని తావులన్
సోమునికంటిమింటయును సూనశరాయుధముమీఁదఁ దప్పనీ
భీముని మాట తప్పనొకొ వేయునమంబులు రాజ్యమేలుమా.

(అని యక్షతలు పూవులు మీఁదఁ జల్లును.)

రాజు—(శిరసావహించుచున్నాఁడు)

రాణి—(రాముని వంకఁ దిరుగుచున్నది.)

రాజు—రామా! నీవు పరమోపకారివి. మనశ్శాంతినొంది నిశ్చింతుఁడై మనవీటనేయుండు నీకవిపండితుని సేవఁ జేయుచు సుఖంబున నుండుము. నీకింతటినుండి యేచింతయును లేదు. నీదాస్యము వాపితిని.

భీమ—తథాస్తు.

—భరతవాక్యము.—

" స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయేన మార్గేణ మహీంమహీశాః
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తునిత్యం
లోకాః సమస్తాస్సుఖినోభవంతు.

—అందఱు నిష్క్రమించుచున్నారు.

ఇది—కౌండిన్యగోత్రోద్భవుఁడు కొత్తపల్లి రామసార్యుని యాఱవపుత్త్రుఁడు, సూర్యరావు రచియించిన కళింగగంగు నాటకము నందుఁ బంచమాంకము—సమాప్తము.